1 YEAR HAPPY WORK ANNIVERSARY...

షణ్ముఖ

# వెలుగు

ప్రతి వార్త వెలుగు వైపు

తెలుగు దినపత్రిక

RNI : APTEL / 2023 / 89152

సంపుటి : 2 సంచిక : 23 ఎడిటర్ & పబ్లిషర్ : ఓబులశెట్టి రాధాకృష్ణ దాస్ గురువారం 5 డిసెంబర్ 2024 పేజీలు 8 : వెల 5/- ఒంగోలు

VOLUME : 02 ISSUE : 23 EDITOR & PUBLISHER : OBULASETTY RADHAKRISHNA DASS PUBLISHED : ONGOLE Thursday 5 Decmbar 2024 PAGES : 8 PRICE : 5/-

## ప్రభుత్వం ఏర్పాటుకు సిద్ధం


- గవర్నర్‌ను కలిసిన 'మహాయుతి' నేతలు
- బీజేపీ ఎల్‌పీ నేతగా ఫడ్నవిస్ ఎన్నికతో మూడోసారి ముఖ్యమంత్రిగా ఆయన పగ్గాలు చేపట్టేందుకు మార్గం సుగగమైంది
- గురువారంనాడు ముంబైలోని ఆజాద్ గ్రౌండ్స్‌లో ప్రమాణస్వీకారం కార్యక్రమానికి విస్తృత ఏర్పాట్లు
- దేవేంద్ర ఫడ్నవిస్ ముఖ్యమంత్రిగా, ఉప ముఖ్యమంత్రులుగా ఏక్‌నాథ్ షిండే, ఎన్సీపీ నేత అజిత్ పవార్ ప్రమాణ స్వీకారం చేస్తారని బీజేపీ వర్గాల సమాచారం.



## గూండా యాక్ట్ కఠినంగా ఉంది..




- సుప్రీంకోర్టు వ్యాఖ్యలు..!
- ఎఫ్ఐఆర్ దాఖలు చేయడం న్యాయ ప్రక్రియను దుర్వినియోగం చేయడమే
- 2023 మేలో గూండా చట్టం కింద పెండింగ్‌లో ఉన్న విచారణలను నిలిపివేయాలని కోరుతూ పిటిషన్
- యూపీ గ్యాంగ్‌స్టర్ చట్టం కింద ఎఫ్ఐఆర్ నమోదు చేయడం ఎఫ్ఐఆర్ నిరాధారం
- గూండా చట్టాన్ని విమర్శించిన ధర్మాసనం దాన్ని పరిశీలించాల్సిన అవసరం ఉంది



## ప్రతి ప్రయాణీకుడి టిక్కెట్‌పై 46 శాతం సబ్సిడీ

- రైల్వే మంత్రి కీలక ప్రకటన
- ప్రయాణికులకు సబ్సిడీపై రైల్వే మంత్రిత్వ శాఖ ప్రతి ఏటా రూ.56,993 కోట్లు వెచ్చిస్తోందని
- ప్రతి రూ.100 ప్రయాణ సేవకు రూ. 54 మాత్రమే వసూలు
- ప్రభుత్వం దేశంలోని చిన్న, మధ్యతరహా రైల్వే స్టేషన్‌లను అభివృద్ధి చేస్తున్నట్లు వైష్ణవ్ వెల్లడి

# ప్రభుత్వం సీరియస్‌గా ఆలోచిస్తుంది



- అవినీతి గురించి విన్నాం కానీ వ్యాపారాల్లో మెజార్టీ వాటాలను బలవంతంగా లాక్కోవడం ఇప్పుడే చూస్తున్నా
- రాజకీయ నాయకత్వం అండతో నిస్సిగ్గుగా తుపాకీ చూపించి మరీ ఆస్తుల్లో వాటాలు లాక్కోవటం మునుపెన్నడూ లేదు
- మాఫియా బృందాలు లాక్కునే ఆస్తులను సీజ్ చేసే చట్టం ముంబయిలో ఉంది.. దీనిపై సమాచారం తెప్పించుకుంటాం
- కుటుంబ వివాదాల్లో జోక్యం చేసుకోలేక పోయినా అన్యాయం జరిగిన వారికి ఏ మేర న్యాయం చేయగలమో.. చూస్తున్నాం
- కొంతమంది అధికారుల్లోనూ నిర్లక్ష్య వైఖరి వచ్చింది
- ఎన్టీఆర్ భవన్‌లో మీడియాతో సీఎం చంద్రబాబు నాయుడు

**అమరావతి**

కాకినాడ పోర్టులో వాటాను బలవంతంగా గత వైసీపీ ప్రభుత్వ హయాంలోని పెద్దలు రాయించుకున్న వ్యవహారం తెలుగు రాష్ట్రాల్లో తీవ్ర సంచలనం సృష్టించింది. ఈ నేపథ్యంలో సీఎం నారా చంద్రబాబు నాయుడు బుధవారం మంగళగిరిలోని పార్టీ కేంద్ర కార్యాలయం ఎన్టీఆర్ భవన్‌లో మీడియాతో ఇష్టాగోష్టిగా మాట్లాడారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. అధికారం అండతో గన్ను పెట్టి బలవంతంగా ఆస్తులు రాయించుకోవడం.. వ్యాపారాల్లో వాటాలు తీసుకున్న ఘటనలు దేశ చరిత్రలోనే లేవన్నారు. అయితే కొత్తగా వెలుగు చూస్తున్న ఈ తరహా నేరాల పట్ల ఎలాంటి చర్యలు తీసుకోవాలో తమ - మిగతా3లో




## బీసీ కార్పొరేషన్ ద్వారా స్వయం ఉపాధి కోసం రూ.1977 కోట్లు

**ఆర్థికంగా వెనుకబడిన కులాల సంక్షేమానికి రూ.10,274 కోట్లు**

**కాపు కార్పొరేషన్ కు రూ.4,647 కోట్లు నిధులు కేటాయింపు**

**రాష్ట్ర బీసీ సంక్షేమ శాఖ మంత్రి ఎస్.సవిత**

**అమరావతి**

రాష్ట్రంలోని బడుగు,బలహీన వర్గాల సామాజిక,ఆర్థిక,రాజకీయ అభివృద్ధే లక్ష్యంగా ఎన్డిఏ ప్రభుత్వం బిసిలకు అత్యంత ప్రాధాన్యతను ఇచ్చి ఈఏడాది రాష్ట్ర బడ్జెట్లో రూ.39వేల 7 కోట్ల నిధులను కేటాయించడం జరిగిందని ఇది రాష్ట్ర చరిత్రలోనే అత్యధిక నిధులు కేటాయించిన ప్రభుత్వంగా నిలిచిందని రాష్ట్ర బిసి,ఇబిసి,చేనేత జౌళిశాఖ మంత్రి ఎస్.సవిత వెల్లడించారు. బుధవారం రాష్ట్ర సచివాలయంలో నిర్వహించిన మీడియా సమావేశంలో ఆమె మాటా ్లడుతూ అన్న ఎన్టీఆర్ నుంచి నేటి సీఎం చంద్రబాబు వరకు బీసీల అభ్యున్నతికి అధిక ప్రాధాన్యం ఇస్తున్నదనేందుకు బిసిల అభ్యున్నతికి ఇంత పెద్దఎత్తున ఈఏడాది నిధుల కేటాయింపే ఇందుకు ప్రత్యక్ష నిదర్శనంగా మంత్రి పేర్కొన్నారు.అదే విధంగా - మిగతా3లో




### ల్యాండ్, ఇసుక, లిక్కర్ మాఫియా ద్వారా

## వైసీపీ దోచుకుంది

**అమెరికా సంస్థ తన పేరు చెప్పిందా? అని జగన్ మాట్లాడటం విడ్డూరమన్న షర్మిల**

**2021లో నాటి సీఎం అంటే.. జగన్ కాక మరెవరని ప్రశ్న**

**టీడీపీ ప్రభుత్వం ఈ అంశంపై ఎందుకు మౌనంగా ఉంటోందని ప్రశ్న**

**చంద్రబాబుకు ఏమైనా డబ్బులు అందాయా? అని నిలదీత**

**అమరావతి**

అదానీ నుంచి ముడుపులు అందుకున్నట్లు తన పేరు ఎక్కడైనా ఉందా? అని జగన్ తెలివిగా మాట్లాడుతున్నారని, కానీ 2021లో నాటి సీఎం అంటే జగన్ కాక మరెవరు? అని ఏపీ కాంగ్రెస్ అధ్యక్షురాలు వైఎస్ షర్మిల ప్రశ్నించారు. ఈ మేరకు ఆమె మాట్లాడుతూ... అదానీతో జరిగిన విద్యుత్ ఒప్పందాల్లో వైఎస్ జగన్ రూ.1,750 కోట్ల మేర ముడుపులు అందుకున్నట్లు అమెరికా దర్యాప్తు సంస్థ చెబుతోందన్నారు. ప్రతిపక్షంలో ఉన్నప్పుడు టీడీపీ కూడా అదానీ డీల్ పెద్ద కుంభకోణమని ఆందోళన చేసిందని, పెద్ద ఎత్తున ముడుపులు అందాయని పయ్యావుల కేశవ్ కూడా ఆరోపణలు చేశారని గుర్తు చేశారు. కోర్టుకు కూడా వెళ్లారని తెలిపారు. కానీ ఇప్పుడు టీడీపీ అధికారంలోకి వచ్చాక ఈ అంశంపై చర్యలు తీసుకోవడం లేదని విమర్శించారు. అదానీ ఇచ్చిన ముడుపులపై టీడీపీ ప్రభుత్వం ఎందుకు మౌనంగా ఉందో చెప్పాలని నిలదీశారు. అదానీకి ఏపీ సీఎం చంద్రబాబు - మిగతా3లో

## ప్రోబా3లో సాంకేతిక లోపం..

- పీఎస్ఎల్వీ సీ59 ప్రయోగం వాయిదా
- కృత్రిమ సూర్య గ్రహణాన్ని సృష్టించడం ద్వారా భానుడి గుట్టు విప్పేందుకు ఐరోపా అంతరిక్ష సంస్థ (ఈఎస్ఏ)కు చెందిన ప్రోబా-3 మిషన్ శాటిలైట్లను ఇస్రో నింగిలోకి పంపుతున్నది
- ప్రోబా-3 మిషన్‌లో రెండు ఉపగ్రహాలు (కరోనాగ్రాఫ్ స్పేస్‌క్రాఫ్ట్, ఆక్యుల్టర్ స్పేస్‌క్రాఫ్ట్) ఉన్నాయి
- మొత్తం దాదాపు 550 కిలోల బరువు ఉండే ఈ ఉపగ్రహాలను అతి దీర్ఘవృత్తాకార కక్ష్యలో ప్రవేశపెడతారు





## ఉద్యోగుల రిటైర్‌మెంట్ వయస్సును మార్చే ప్రతిపాదన లేదు

- ఉద్యోగుల పదవీ విరమణ వయస్సుపై క్లారిటీ ఇచ్చిన కేంద్రం
- ప్రస్తుతం కేంద్ర ప్రభుత్వ ఉద్యోగుల పదవీ విరమణ వయస్సు 60 ఏండ్లుగా ఉన్నది
- యువతకు ఉపాధి కల్పించే విధానాలు, కార్యక్రమాలను రూపొందించడంలో ప్రభుత్వం నిరంతరం కృషి చేస్తోంది

### 3వ విడత నామినేటెడ్ పోస్టుల

# లిస్ట్... రెడీ

- నామినేటెడ్ పోస్టుల జాబితాపై సీఎం చంద్రబాబు, డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్..సుదీర్ఘంగా భేటీ
- రెండు జాబితాల్లో జనసేన, బీజేపీల కంటే..టీడీపీ నేతలకే ఎక్కువగా పదవులు దక్కాయి.
- రాష్ట్రవ్యాప్తంగా చాలామంది చంద్రబాబు చల్లటి చూపు కోసం ఎదురు చూస్తున్నారు
- దాదాపుగా ఇంకా 60 కార్పొరేషన్ల పదవులను భర్తీ చేయాల్సి ఉంది.



**విజయవాడ**

మూడో విడత నామినేటెడ్ పోస్టుల జాబితాపై సీఎం చంద్రబాబు, డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్..చర్చించినట్టు టీడీపీ వర్గాలు చెబుతున్నాయి. సుదీర్ఘంగా భేటీ అయిన ఇద్దరు నేతలు అనేక అంశాలపై చర్చించారు. దీనిలో నామినేటెడ్ పోస్టుల వ్యవహారం కూడా ప్రధానంగా చర్చకు వచ్చినట్లు చెబుతున్నారు. రెండు జాబితాల్లో జనసేన, బీజేపీల కంటే..టీడీపీ నేతలకే ఎక్కువగా పదవులు దక్కాయి. అయితే టీడీపీ నుంచి - మిగతా3లో

# బీసీ కార్పొరేషన్ ద్వారా స్వయం ఉపాధి కోసం రూ.1977 కోట్లు

-మొదటిపేజీ తరువాయి

బిసి-ఎ,బి,డి,ఇ వర్గాలకు ఏడు కార్పొరేషన్ల ద్వారా వివిధ పథకాలకు రూ.17వేల 319 కోట్లను కేటాయించడం కూడా మంచి శుభ పరిణామమని మంత్రి అన్నారు. బీసీ కార్పొరేషన్ ద్వారా వివిధ స్వయం ఉపాధి పథకాల కింద రూ.1,977.53 కోట్ల సబ్సిడీ రుణాలను అందజేయనున్నట్టు మంత్రి సవిత పేర్కొన్నారు.వాటిలో రాష్ట్ర ప్రభుత్వ సబ్సిడీ (50%) రూ.1,046.76 కోట్లు,ఎన్బిసిఎఫ్డిసి టర్మ్ లోన్ల కింద రూ.129.29 కోట్లు, బ్యాంకు రుణంగా రూ.778.42 కోట్లు,లబ్ధిదారు వాటా(10%)గా రూ.22.96 కోట్లు మొత్తం కలిపి రూ.1,977.53 కోట్లు సబ్సిడీ రుణాలుగా అందించడం జరుగుతుందని మంత్రి పేర్కొన్నారు.దానివల్ల మొత్తం 1,33,849 మందకి ప్రయోజనం కలగనుందని తెలిపారు.

**డిఎస్సి ఉచిత కోచింగ్..**

రాష్ట్రంలోని వివిధ బిసి వర్గాల అభ్యర్థులకు 26 జిల్లాల్లో ఉచిత డిఎస్సి కోచింగ్ కేంద్రాలను ఇప్పటికే ప్రారంభించడం జరిగిందని మంత్రి సవిత్ పేర్కొన్నారు.అదే విధంగా త్వరలో సవిల్ సర్వీస్ ఉచిత కోచింగ్ కేంద్రాలను ప్రారంభించనున్నట్టు మంత్రి తెలిపారు. ఆర్థికంగా వెనుకబడిన వర్గాలకు కూడా బడ్జెట్లో అధిక నిధులు కేటాయింపు రాష్టంలో ఆర్థికంగా వెనుకబడిన వర్గాల వారి అభ్యున్నతికి ఈప్రభుత్వం అన్ని విధాలా కట్టుబడి ఉందని మంత్రి ఎస్.సవిత స్పష్టం చేశారు.




2024-25 ఆర్థిక సంవత్సరానికి సంబంధించి బడ్జెట్లో ఈవర్గాలకు 7కార్పొరేషన్లకు రూ.10,273.80 కోట్లు కేటాయించడం జరిగిందని వివరించారు. అంతేగాక కాపు కార్పొరేషన్ మినహా 6 కార్పొరేషన్ల కింద 383.41 కోట్ల సబ్సిడీ రుణాలు అందజేయనున్నట్టు మంత్రి సవిత వివరించారు.దీనివల్ల 59,309 మందికి లబ్ది కలుగుతుందని చెప్పారు.ఈరుణాల్లో రాష్ట్ర ప్రభుత్వం సబ్సిడీ(50%) రూ.257.80 కోట్లు, బ్యాంకు రుణం లబ్ధిదారునివాటా రూ.125.61 కోట్లుగా ఉందని తెలిపారు. మొత్తం రూ.383.41 కోట్లు రుణాలుగా అందించనున్నట్టు మంత్రి పేర్కొన్నారు.

**కాపు కార్పొరేషన్ కు రూ.4,647 కోట్లు..**

ఈఐదేళ్ళ కాలంలో కాపుల సంక్షేమానికి రూ.15 వేల కోట్లు కేటాయిస్తామని ఎన్నికల్లో చెప్పిన విధంగా మొదటి ఏడాది రూ.4,646.99 కోట్లు కేటాయించామని మంత్రి సవిత వివరించారు.కాపు యువత, మహిళల ఆర్థికాభివృద్ధికి రూ.496.79 కోట్ల సబ్సిడీ రుణాలు అందజేయనున్నట్టు తెలిపారు.ఆవివరాలు ఈకింది విధంగా ఉన్నాయి.రాష్ట ప్రభుత్వం సబ్సిడీ మొత్తం రూ.217.79 కోట్లు,బ్యాంకు రుణం రూ.229.25 కోట్లు,లబ్ధిదారుల వాటా రూ.49.75 కోట్లు కలిపి రూ.496.79 కోట్లని మంత్రి సవిత వివరించారు. ప్రతి ఇంటి నుండి ఒక వ్యాపార వేత్తను తయారు చేయాలనే లక్ష్యంతో సియం చంద్రబాబు నేతృత్వంలోని ఎన్డిఏ ప్రభుత్వం ఎంఎస్ఎంఇలు,బిసి కార్పొరేషన్ ద్వారా యూనిట్లను ఏర్పాటు చేస్తోందన్నారు.రాజకీయాలకు అతీతంగా అర్హులైన ప్రతి ఒక్కరికీ సబ్సిడీ రుణాలను అందింస్తామని మంత్రి స్పష్టం చేశారు.రాష్ట్ర వ్యాప్తంగా వివిధ బిసి సంక్షేమ వసతి గృహాల్లో నాణ్యమైన ఆహారాన్ని అందిస్తున్నామని మంత్రి సవిత పేర్కొన్నారు. ఈమీడియా సమావేశంలో రాష్ట్ర బిసి సంక్షేమశాఖ కార్యదర్శి పోలా బాస్కర్,ఆశాఖ సంచాలకులు డా.మల్లిఖార్జున తదితరులు పాల్గొన్నారు.

# ప్రభుత్వం సీరియస్‌గా ఆలోచిస్తుంది

-మొదటిపేజీ తరువాయి

ప్రభుత్వం సీరియస్‌గా ఆలోచిస్తుందని తెలిపారు. అవినీతి గురించి విన్నాం కానీ వ్యాపారాల్లో మెజార్టీ వాటాలను బలవంతంగా లాక్కోవడం ఇప్పుడే చూస్తున్నామన్నారు.

**నిస్సిగ్గుగా తుపాకీ చూపించి..**


రాజకీయ నాయకత్వం అండతో నిస్సిగ్గుగా తుపాకీ చూపించి మరీ ఆస్తుల్లో వాటాలు లాక్కోవటం మునుపెన్నడూ లేదని ఈ సందర్భంగా సీఎం చంద్రబాబు గుర్తు చేశారు. మాఫియా బృందాలు లాక్కునే ఆస్తులను సీజ్ చేసే చట్టం ముంబయిలో ఉందని.. దీనిపై సమాచారం తెప్పించుకుంటామని చెప్పారు. ఆస్తులు పోగొట్టుకున్న వారికి న్యాయం చేయాల్సిన బాధ్యత తమపై ఉందని ఈ సందర్భంగా ఆయన స్పష్టం చేశారు.

**ల్యాండ్ గ్రాబింగ్ పరిధిలోకి..!**

ఇక కాకినాడ పోర్టు, సెజ్‌ల్లో బలవంతంగా వాటాలు రాయించుకున్న వ్యవహారం ల్యాండ్ గ్రాబింగ్ పరిధిలోకి వస్తుందేమో చూడాల్సి ఉందన్నారు. ప్రస్తుతం భూ వివాదాల ఫిర్యాదులు అధికంగా వస్తున్నాయని తెలిపారు. అధికారులు పరిష్కారం చూపకుండా తమ సీటు నుంచి వేరొకరికి బదిలీ చేయటమే పరిష్కారం అనుకోవటం సరికాదని అభిప్రాయపడ్డారు. ఫిర్యాదు చేసిన వారికి పరిష్కారం లభించే అంశంపై కసరత్తు చేస్తున్నామని పేర్కొన్నారు. వచ్చిన ఫిర్యాదుల్లో కొన్ని సాధ్యం కానివి.. కొన్ని కుటుంబ వివాదాలు సైతం ఉంటున్నాయని ఆయన వివరించారు.

**రెవెన్యూ సదస్సుతో కొంత స్పష్టత..**

కుటుంబ వివాదాల్లో జోక్యం చేసుకోలేక పోయినా అన్యాయం జరిగిన వారికి ఏ మేర న్యాయం చేయగలమో.. చూస్తున్నామన్నారు. ఇక 2019 అనంతరం న్యాయబద్ధంగా జరిగిన క్రయవిక్రయాలను తప్పు పట్టలేమని చెప్పారు. కానీ రికార్డులు కావాలని మార్చినవి పరిష్కార మార్గాలను పరిశీలిస్తున్నామన్నారు. డిసెంబర్‌లో జరిపే రెవెన్యూ సదస్సుల తర్వాత కొంత స్పష్టత వస్తుందని తెలిపారు. ప్రజల



దగ్గర నుంచి ఊరికే కాగితాలు తీసుకోకుండా ఎలా పరిష్కారం చేయాలనే దానిపై కొంత మేథోమథనం జరగాల్సి ఉందని ఆయన అభిప్రాయపడ్డారు.

**ప్రతి ఫిర్యాదు పరిష్కరించాలన్నదే..**

అయితే కొంతమంది అధికారుల్లోనూ నిర్లక్ష్య వైఖరి వచ్చిందన్నారు. ఆ క్రమంలో కొన్ని శాఖలకు సరిహద్దులు మార్చేసి ఏ సమస్య దేని పరిధిలోకి వస్తుందో అర్థం కానీ పరిస్థితి తెచ్చారంటూ సీఎం చంద్రబాబు కొంత అసహనం వ్యక్తం చేశారు. అందులోభాగంగా 22ఏ వంటి చిక్కుముడులు అనేకం ఉన్నాయన్నారు. ప్రజల నుంచి వచ్చిన ప్రతి ఫిర్యాదు పరిష్కరించాలన్నదే తమ తపన అని ఆయన స్పష్టం చేశారు. ఇదే సమయంలో రోజు వారి పరిపాలన చూసుకుంటూ ప్రజల హామీలు నెరవేర్చాల్సి ఉందన్నారు. ప్రజల ఫిర్యాదులకు ప్రాధాన్యం ఇస్తూనే రోజు వారి కార్యక్రమాలూ చేసుకెళు తున్నామని సీఎం చంద్రబాబు వెల్లడించారు.

**గత ప్రభుత్వ హయాంలో విద్యుత్ ఒప్పందాలపై..**

వైఎస్ జగన్ ప్రభుత్వ హయాంలో కుదిరిన విద్యుత్ ఒప్పందాలపై ఏం చేయాల్లో అధ్యయనం చేస్తున్నామన్నారు. ఒకసారి కుదిరిన ఒప్పందాన్ని రద్దు చేస్తే జరిమానా కట్టాల్సి ఉందన్నారు. అన్ని వైపుల నుంచి ప్రజల కోణంలో ఏది మంచి అనేది బేరీజు వేస్తున్నామని తెలిపారు. ఇసుక లారీలో అధిక లోడు ఉన్నా రవాణా చేసేందుకు అనుమతులిచ్చామని చెప్పారు. రవాణా వాహనాలకు ఉచిత ఇసుక అనే బోర్డు పెట్టి ఎన్ని టన్నులైనా రవాణా చేసుకోవచ్చునన్నారు.

**అది మా హోం మంత్రి, కుటుంబ సభ్యులు...**

ప్రజలకు తక్కువ ధరకు ఇసుక అందించేందుకు చాలా సమస్యలు పరిష్కరించామని ఈ సందర్భంగా గుర్తు చేశారు. రాజధానిలో ఇంటివారవుతున్నారంటూ మీడియా ప్రతినిధుల మాటలకు సీఎం చంద్రబాబు సరదా సమాధానం ఇచ్చారు. అది మా ఇంటి హోం మంత్రి(భువనేశ్వరి) కుటుంబ సభ్యులు చూసుకుంటున్నారని ఆయన చమత్కరించారు. రాజధాని నిర్మాణం మాత్రమే తాను చూస్తున్నా..., ఇంటి నిర్మాణం వ్యవహారాలు మాత్రం కుటుంబ సభ్యులు చూసుకుంటున్నారని సీఎం చంద్రబాబు వివరించారు.

**ధాన్యం కొనుగోళ్లు.. వాట్సప్ నెంబర్..**

ధాన్యం కొనుగోళ్లు వేగవంతం చేసేందుకు వాట్సప్ నెంబర్ అందుబాటులోకి తీసుకు వచ్చామని గుర్తు చేశారు. అందులో నెంబర్ రిజిస్టర్ చేయగానే ఐవీఆర్ఎస్ ద్వారా మెసేజ్ వెళు తుందన్నారు. తద్వారా రైతు తాలుక ధాన్యం కొనుగోలు సక్రమంగా జరిగిందో లేదో తనిఖీ చేస్తున్నామన్నారు. ఇటీవల తుఫాన్ సంభవించిన సమయంలో రైతుల మీద భారం పడకుండా రవాణా ఖర్చులు ప్రభుత్వమే భరించి.. ధాన్యాన్ని మిల్లులకు పంపిన విషయాన్ని సీఎం చంద్రబాబు ఈ సందర్భంగా గుర్తు చేశారు. ఇంకా సమస్యలు ఎక్కడెక్కడ ఉన్నాయో తమ దృష్టికి వస్తే పరిశీలన జరిపి ఇటువంటి ఘటనలు పునరావృతం కాకుండా చూస్తామని స్పష్టం చేశారు. ఎక్కడైనా ఇబ్బందులు వస్తే ప్రభుత్వాన్ని నిందించటం సహజంగా జరిగే ప్రక్రియేనని.. కానీ తమ ప్రభుత్వం మాత్రం పరిష్కారాలు చూపిస్తుందని తెలిపారు. కృష్ణా జిల్లాలో గోను సంచుల కొరత అంశాన్ని పరిశీలించి చర్యలు తీసుకుంటామని సీఎం చంద్రబాబు చెప్పారు.

# కాకినాడ నుంచి ద్వారంపూడి గాయబ్

**కాకినాడ :** వైసీపీ ప్రభుత్వ హయాంలో అక్రమ దందాలు యథేచ్చగా కొనసాగాయన్న ఆరోపణలున్నాయి.తాజాగా రేషన్ బియ్యం అక్రమ రవాణాపై కొరడా ఝులిపించారు. పవన్‌కళ్యాణ్ ఎన్నికల ప్రచార సమయంలోనే కాకినాడ పోర్టులో అక్రమాలు, అప్పటి వైసీపీ ఎమ్మెల్యే ద్వారంపూడిపై తీవ్ర స్థాయిలో ధ్వజమెత్తారు. ఇప్పుడాయనే స్వయంగా బరిలోకి దిగడంతో ఇక ద్వారంపూడి దందాలకు చెక్ పడినట్లే అంటున్నారు.ద్వారంపూడి చంద్రశేఖరరెడ్డి.. కాకినాడ సిటీ మాజీ ఎమ్మెల్యే అయిన వైసీపీ నాయకుడు.. ఒకప్పుడు కాకినాడ. ఆయన అడ్డా. వైసీపీ అధికారంలో ఉన్న ఐదేళ్లూ అతని హవా నడిచింది. అధికారంతో పాటు వ్యాపారాలు చేసుకుంటూ రాష్ట్ర రాజకీయాలను శాసించే పరిస్థితి. ప్రస్తుతం పరిస్థితి మారింది. ఎప్పుడైతే ఆ నేత తలరాతను మార్చేలా జనసేన అధినేత పవన్ కళ్యాణ్ ప్రతిజ్ఞ చేశారో అక్కడ నుంచి సీన్ మారింది. వైసీపీ ఘోరఓటమి తర్వాత వరుసగా వస్తున్న విమర్శలు, ఆరోపణలతో ఉక్కిరిబిక్కిరి అవుతున్నారంట. ఉన్న కేసుల మెడ చుట్టూ బిగుసుకుంటుంటే.. కనీసం అధిష్టానం కూడా పట్టించుకోకపోవటం మరింత కుంగదీసే అంశంగా మారిందంట.వైసీపీ ప్రభుత్వ హయాంలో కాకినాడ పోర్టును బేస్ చేసుకుని ద్వారంపూడి అక్రమ వ్యాపారాలకు పాల్పడ్డారన్న ఆరోపణలు వెల్లువెత్తాయి.. ఆ క్రమంలో కాకినాడ పోర్టు పేరు వినగానే ఎవరికైనా మొదట గుర్తుకు వచ్చేది ద్వారంపూడి చంద్రశేఖరరెడ్డి పేరే. రేషన్ బియ్యం అక్రమ రావాణాతో కోట్లు వెనకేశారన్న ఆరోపణలు చాలా కాలంగా ఉన్నాయి. కాకినాడలో ద్వారంపూడి తన పతనాన్ని తానే రాసుకున్నారని రాజకీయనిపుణులు అభిప్రాయం వ్యక్తం అవుతుంది. జనసేన అధినేత పవన్‌కళ్యాణ్‌పై తీవ్రస్థాయిలో విమర్శలు చేయటంతో పాటు వైసీపీ అధికారంలో ఉన్నప్పుడు కొన్ని సందర్భాల్లో జనసైనికులపైనా దాడులు చేయించారనే వార్తలు వినిపించాయి. ఓ అడుగు ముందుకేసిన ఆ మాజీ ఎమ్మెల్యే.. పిఠాపురంలో పవన్ కల్యాణ్‌ను ఓడించి తీరుతామని చాలెంజ్ చేశారు. ముద్రగడ పద్మానభంతో కలిసి పిఠాపురంలో జనసేనానిని ఓడించడానికి సర్వ శక్తులు ఒడ్డారు. పవన్‌ని సామాజికవర్గం పరంగా, పర్సనల్‌గా టార్గెట్ చేస్తూ నానా హడావుడి చేశారు. ఆ క్రమంలో మొదటి నుంచి ద్వారంపూడి చంద్రశేఖర్‌రెడ్డి తీరుపై పవన్‌కళ్యాణ్ ఆగ్రహంతో ఉన్నారు. ఎన్నికల ప్రచారంలో పవన్.. ద్వారంపూడిపై తీవ్రస్థాయిలో ఆరోపణలు చేశారు. ఆయన



చేస్తున్న ఇల్లీగల్ వ్యాపారాలు చేస్తున్నారని.. ఆయన ఆటలు సాగనివ్వమంటూ హెచ్చరించారు. ద్వారంపూడి అధ:పాతాళానికి తొక్కేస్తానని.. లేకుండా పేరు మార్చుకుంటానంటూ తీవ్రస్థాయిలో వ్యాఖ్యలు చేశారు.ముఖ్యంగా జగన్ అధికారంలో ఉన్నంత కాలం ద్వారంపూడి చంద్రశేఖరరెడ్డి కాకినాడ పోర్టును తన అవినీతికి ద్వారంగా మార్చేసుకున్నారన్న ఆరోపణలు ఉన్నాయి. మళ్లీ గెలుస్తామన్న ధీమాతో ద్వారంపూడి ఇష్టానుసారం చెలరేగిపోయారు. తీరా చూస్తే ఎన్నికల్లో సీన్ పూర్తిగా రివర్స్ అయింది కూటమి ఘన విజయం సాధిస్తే.. జగన్ పార్టీ కనీసం విపక్ష హోదా కూడా దక్కించుకోలేకపోయింది. అత్యంత అవమానకర రీతిలో 175 స్థానాలకు గానూ కేవలం 11 స్థానాలలోనే వైసీపీ అభ్యర్థులు విజయం సాధించారు. కాకినాడ నుంచి ద్వారం పడి చంద్రశేఖరరెడ్డి ఘోర పరాజయాన్ని చవి చూశారుకూటమి అధికార పగ్గాలు చేపట్టిన తరువాత పౌరసరఫరాల శాఖ మంత్రిగా బాధ్యతలు చేపట్టిన నాదెండ్ల మనోహర్ కాకినాడ బియ్యం మాఫియాపై ప్రత్యేక దృష్టి పెట్టారు. కొన్ని రోజుల పాటు కాకినాడలోనే మకాం వేసి రేషన్ బియ్యం అక్రమరవాణాను నిరోధించగలిగారు. ఈ క్రమంలో ఆయన పలు గోదాముల్లో అక్రమంగా నిల్వ ఉంచిన రేషన్ బియ్యాన్నీ సీజ్ చేశారు. రేషన్ బియ్యం పోర్టుకు వెళ్లే మార్గాలపై నిఘా వేసి నియంత్రించారు. దీంతో కాకినాడలో బియ్యం మాఫీయా కొంత కాలం సైలెంట్ అయిపోయింది. ఈ మాఫియా డాన్ ద్వారంపూడే అన్నది ఓపెన్ సీక్రెట్టే.జగన్ అధికారంలో ఉన్న ఐదేళ్లే వ్యవస్థలను గుప్పిట పెట్టుకుని తన బియ్యం దందాను యథేచ్ఛగా సాగించిన ద్వారం పూడి తెలుగుదేశం కూటమి అధికారంలోకి వచ్చిన తరువాత కొద్ది కాలం సైలెంట్ గా ఉన్నారు. ఇప్పుడు మళ్లీ తన దందాను ప్రారంభించారని తాజా పరిణామాలను బట్టి అవగతమౌతోంది. ఇటీవల వేల టన్నుల అక్రమ బియ్యాన్ని తరలిస్తున్న ఓడ పట్టుబడింది.ఆ క్రమంలో కాకినాడ పోర్టులో పవన్‌కల్యాణ్ పర్యటించారు. యాంకరేజ్ పోర్టులో బార్జిలో తనిఖీలు చేశారు. అందులో పట్టుబడిన బియ్యాన్ని పరిశీలించారు. నేరుగా పవన్ బార్జి ఎక్కి బియ్యం ప్లేటులో వేసి పరిశీలించారు. రేషన్ బియ్యం ఆనవాళ్లను గుర్తించారు. అక్కడే ఉన్న డీఎస్‌వో, కలెక్టర్, పోర్టు అధికారి, ఇతర అధి కారులపై తీవ్రంగా మండిపడ్డారు. రేషన్ మాఫి యాకు మీరంతా సహకరించకపోతే ఇలా ఎలా దేశాలు దాటిపోతోందని శివాలెత్తారు. ఉద్యోగాలు చేస్తున్నారా.. మాఫియాకు వంత పాడుతున్నారా? అంటూ మండిపడ్డారు. తర్వాత అక్కడినుంచి డీప్‌వాటర్ పోర్టుకు చేరుకుని అక్కడి నుంచి టగ్ ఎక్కి సముద్రంలోకి వెళ్లారు.ఆయన టగ్ ఎక్కి తొమ్మిది నాటికల్ మైళ్ల దూరంలో ఉన్న పశ్చి మ ఆఫ్రికా నౌక స్టెల్లా ఎల్ పనామా వద్దకు బయ లుదేరారు.నౌకవద్దకు వెళ్లిన తర్వాత పైకి ఎక్కి ఎగు మతికి సిద్ధంగా ఉన్న 640 టన్నుల బియ్యాన్ని పరి శీలించారు. ఎమ్మెల్యే కొండబాబు సమక్షంలో అధికారులపై మండిపడ్డారు. రేషన్ మాఫియాపై ప్రభుత్వం సీరియస్‌గా ఉన్నా క్షేత్ర స్థాయిలో పరిస్థితులు భిన్నంగా ఉన్నాయని అసహ నం వ్యక్తంచేశారు. మొత్తమ్మీద ఇప్పుడు పవన్ కల్యాణ్ స్వయంగా రంగంలోకి దిగడంతో అవినీతి ద్వారంపూడి ఆటకట్టినట్లేనని అంటున్నారు.బియ్యాన్ని అక్రమంగా పోర్టుకు తరలించే దారులన్నీ మూసేసి, ఇక కేంద్రం అధీనంలోని పోర్టు సిబ్బంది తీరుపై కేంద్రానికి ఫిర్యాదు చేయడం ద్వారా ఈ అవినీతి అనకొండల ఆటకట్టించడానికి కంకణం కట్టుకున్నానని పవన్ కల్యాణ్ స్పష్టం చేశారు. అదే సమయంలో కాకినాడలో ద్వారంపూడికి సహకరిస్తున్న అధికారులనూ వదిలేది లేదని హెచ్చరించారు. స్థానిక అధికారలు అండదండలు, సహాయసహకారాలూ లేకుండా అంత పెద్ద మొత్తంలో బియ్యం పోర్టుకు ఎలా చేరిందన్న దానిపై ఆరా తీస్తున్నారు. మొత్తానికి డిప్యూటీ సీఎం దూకుడుతో కాకినాడతో ద్వారంపూడికి రుణానుబంధం తీరిపోయినట్లేనని.. ఆ మాజీ ఎమ్మెల్యే అక్రమ దందాలకు పూర్తిగా చెక్ పడినట్లే అన్న అభిప్రాయం వ్యక్తం అవుతుంది.

## అదానీ ఇచ్చిన రూ.1,750 కోట్ల ముడుపులపై జగన్ తెలివిగా మాట్లాడుతున్నారు!




-మొదటిపేజీ తరువాయి

భయపడుతున్నారా? ఒప్పందం రద్దులో ఎందుకు మీనమేషాలు లెక్కిస్తున్నారు? లాంగ్ టర్మ్ డీల్ చేయకూడదని తెలిసినా జగన్ ఎందుకు అమలు చేశారు? జగన్-అదానీ మధ్య ఒప్పందం ఎందుకు రద్దు చేయరు? చంద్రబాబుకు కూడా ఏమైనా డబ్బులు అందాయా? చంద్రబాబు ఒప్పందాలను జగన్ చాలా తేలిగ్గా రద్దు చేశారు. జగన్ ఒప్పందాలను చంద్రబాబు ఎందుకు రద్దు చేయడం లేదు? ఈ నెల నుంచే విద్యుత్ భారాలు ప్రజలపై మోపారు. అక్రమాలన్నీ స్పష్టంగా తెలిసినా చంద్రబాబు స్పందించరా? అని ప్రశ్నల వర్షం కురిపించారు. ఈ ఒప్పందాలు రద్దు చేయాలని చంద్రబాబుని డిమాండ్ చేస్తున్నామన్నారు. కేంద్రం జోక్యం చేసుకుని అదానీ, జగన్ మధ్య ఒప్పందాలు రద్దు చేయాలని కోరారు. ఈ మేరకు కేంద్ర ఈఆర్సీకి (సెంట్రల్ ఎలక్ట్రిసిటీ రెగ్యులేటరీ కమిటీ) లేఖ రాస్తున్నట్లు తెలిపారు. ఈ ఒప్పందాలపై పునఃపరిశీలన చేయాలని ఆ లేఖలో కోరుతున్నామన్నారు.

## 3వ విడత నామినేటెడ్ పోస్టుల లిస్ట్... రెడీ

-మొదటిపేజీ తరువాయి

ఇంకా న్యాయం జరగలేదంటూ..మాజీ ఎమ్మెల్సీ బుద్ధా వెంకన్న, నాగుల్ మీరా సహా..దేవినేని ఉమా, ఎమ్మెల్యే కోటంరెడ్డి శ్రీధర్‌రెడ్డి వంటివారు అసంతృప్తిలో ఉన్నారట. వీరికితోడు నెల్లూరు జిల్లాకు చెందిన మేకపాటి చంద్రశేఖర్‌రెడ్డి కూడా..నామినేటెడ్ పోస్ట్ కోసం వెయిట్ చేస్తున్నారు. ఇక అనంతపురం జిల్లాకు చెందిన యామినీ బాల కుటుంబం కూడా రేసులో ఉన్నట్లు తెలుస్తోంది.ఇక గుంటూరుకు చెందిన మాజీ ఎమ్మెల్యే కొమ్మాలపాటి శ్రీధర్ కళ్లుకాయలు కాచేలా పదవి కోసం చూస్తున్నారు. ఈయన గత ఎన్నికల్లో టికెట్‌ను త్యాగం చేశారు. ఈ క్రమంలోనే ప్రభుత్వం ఏర్పడిన తర్వాత..నామినేటెడ్ పదవి ఇస్తామని చంద్రబాబు హామీ ఇచ్చారు. అదేవిధంగా పిఠాపురం సీటును త్యాగం చేసిన వర్మ కూడా ఈ జాబితాలోనే ఉన్నారు. ఇలా రాష్ట్రవ్యాప్తంగా చాలామంది చంద్రబాబు చల్లటి చూపు కోసం ఎదురు చూస్తున్నారు.దాదాపుగా ఇంకా 60 కార్పొరేషన్ల పదవులను భర్తీ చేయాల్సి ఉంది. ఇందులో మినరల్ డెవలప్మెంట్ కార్పొరేషన్, బేవరేజెస్ కార్పొరేషన్, ఆప్కాబ్, ఇరిగేషన్ డెవలప్మెంట్ కార్పొరేషన్, బ్యూటిఫికేషన్ అండ్ గ్రీనరీ కార్పొరేషన్, డైరీ డెవలప్మెంట్ కార్పొరేషన్, షీప్ అండ్ గోట్ కార్పొరేషన్ పదువులు ఇంకా భర్తీ కాలేదు. అలాగే అధికార భాషా సంఘం, సాహిత్య అకాడమీ, స్కూల్ ఎడ్యుకేషన్ ఇన్‌ఫ్రా కార్పొరేషన్, నెడ్ క్యాప్, ప్రణాళిక సంఘం, స్టేట్ ఫైనాన్స్ కార్పొరేషన్, కనీస వేతనాల కార్పొరేషన్ల పదవులు ఖాళీగా ఉన్నాయి. ఇవి కాకుండా పలు కుల సంఘాల కార్పొరేషన్ కూడా పెండింగ్‌లోనే ఉన్నాయిఈసారి భర్తీ చేసే పోస్టుల్లో తెలుగు యువతలో కీలకంగా పనిచేసిన నాదెండ్ల బ్రహ్మం చౌదరి పేరు ప్రధానంగా వినిపిస్తుంది. అలాగే గన్ని ఆంజనేయులు, బూరుగుపల్లి శేషారావు, కనపర్తి శ్రీనివాసరావు, సాహెబ్, మాల్యాద్రి, దారపునేని నరేంద్ర, ఏవీ సుబ్బారెడ్డి, ప్రభాకర్ చౌదరి, సుగుణమ్మ, పరుచూరి కృష్ణ, బండారు హనుమంతరావు, గంటాగౌతమ్, పెందుర్తి వెంకటేశ్, నల్లపాటి రాము, చిరుమామిళ్ల మధు, మాజీ ఎమ్మెల్యే రామానాయుడు పదవులు ఆశిస్తున్నారు. జనసేన నుంచి కూడా అమ్మిశెట్టి వాసు, రాయపాటి అరుణ, రామకృష్ణ, బోనబోయిన శ్రీనివాస్ యాదవ్, బీజేపీ నుంచి పాతూరు నాగభూషణం, అన్నం సతీష్, బాజీ, కోలా ఆనంద్ నామినేటెడ్ పోస్టుల రేసులో ఉన్నారు.ఇలా ఆశావహులు చాలా మంది ఉన్నారు. ఇందులో ఎవరికి ఏ కార్పొరేషన్ పదవి దక్కుతుందనేది ఆసక్తికరంగా మారింది. అయితే ఏళ్లుగా పార్టీని అంటిపెట్టుకుని ఉన్న కొందరు నేతలు అయితే కార్పొరేషన్ పదవుల కంటే..ఎమ్మెల్సీ బెర్తుల కోసమే పట్టుబడుతున్నారట. ఎవరికి నామినేటెడ్ పోస్టులు దక్కబోతున్నాయి. ఏ నేతలు ఎమ్మెల్సీలు కాబోతున్నారనేది మరికొన్ని రోజుల్లోనే క్లారిటీ వచ్చే అవకాశం ఉంది.

## బెజవాడలో మెట్రో సాధ్యమేనా

**విజయవాడ :** ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం మెట్రో రైలు ప్రాజెక్టుకు గ్రీన్ సిగ్నల్ ఇచ్చింది. విశాఖ, విజయవాడ నగరాల్లో మెట్రో రైలు నిర్మాణాన పనులకు ఆమోదం తెలిపింది. పదకొండు వేల కోట్ల రూపాయలతో తొలిదశ ప్రాజెక్టు పనలు ప్రారంభం కానున్నాయి. విశాఖపట్నం నగరం కాస్మోపాలిటన్ సిటీ. అక్కడ ట్రాఫిక్ కూడా ఎక్కువే. విశాఖ నగరంలో మెట్రో రైలు ప్రాజెక్టుకు ప్రజల నుంచి ఆదరణ లభించే అవకాశాలున్నాయి. జనాభా పరంగా, వచ్చి పోయే టూరిస్ట్ ల సంఖ్య ఆధారంగా అక్కడ మెట్రో రైలు సక్సెస్ అయ్యే అవకాశాలు కనిపిస్తున్నాయి. కానీ విజయవాడలో మాత్రం మెట్రో రైలు ప్రాజెక్టు సక్సెస్ అవుతుందా? లేదా? అన్న దానిపై అనేక అనుమానాలు వ్యక్తమవుతున్నాయి.. హైదరాబాద్ నగరంలోనే మెట్రో రైలుకు ఆక్యుపెన్సీ రేటు తక్కువగా ఉందని ఎల్ అండ్ టీ సంస్థ చెబుతుంది. హైదరాబాద్ నగరంలో కోటి మంది జనాభా ఉన్నారు. రోజూ వివిధ ప్రాంతాల నుంచి వచ్చివెళ్లే వారి సంఖ్య లక్షల్లో ఉంటుంది. ట్రాఫిక్ సమస్య ఎక్కువగా ఉండటంతో హైదరాబాద్ లో మెట్రో రైలు అవసరం అని గుర్తించి ప్రభుత్వం ఏర్పాటు చేసింది. కొంత వరకూ సక్సెస్ అయిందనే చెప్పాలి. అంతర్జాతీయ విమానాశ్రయంతో పాటు ఐటీ కంపెనీలు కూడా ఇక్కడ ఉండటంతో ఎక్కువ రద్దీ ఉంటుంది. అయినా మెట్రో రైలు ప్రాజెక్టు హైదరాబాద్ లో ఆశించినంత సక్సెస్ కాలేదని ఆ సంస్థ యాజమాన్యం చెబుతుంది. బెంగళూరు నగరంలోనూ మెట్రో రైలు ప్రాజెక్టు సక్సెస్ అయింది. విశాఖ టూరిజం ప్లేస్ కావడంతో... విశాఖపట్నంలోనూ పలు దశల్లో మెట్రోరైలు ప్రాజెక్టు నిర్మాణం చేపట్టాలని నిర్ణయించారు. విశాఖలో ఎక్కువ మంది జనాభా ఉన్నారు. ఎక్కువగా కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వ కార్యాలయాలు ఉండటంతో పాటు కొన్ని ఐటీ కంపెనీలు కూడా ఉండటం, వ్యాపారానికి కేంద్రంగా ఉండటంతో విశాఖలో మెట్రో రైలు సక్సెస్ అయ్యే అవకాశాలు కనిపిస్తున్నాయి. విశాఖపట్నంలో మూడు కారిడార్లలో మెట్రోరైలు ప్రాజెక్టుకు ఆమోదం లభించింది. విశాఖ వాసుల ట్రాఫిక్ కష్టాలు తీరనున్నాయి. విశాఖ నగరంలో నెలకొన్న ట్రాఫిక్ కు చెక్ పడుతుందని స్థానికులు కూడా భావిస్తున్నారు. ఈ నేపథ్యంలో మూడు కారిడార్లలో మెట్రోరైలు ప్రాజెక్టు నిర్మాణానికి గ్రీన్ సిగ్నల్ లభించినట్లయింది. మొత్తం 76.9 కిలోమీటర్ల మెట్రో రైలు ప్రాజెక్టుకు మొదటి దశలో ప్రభుత్వం ఒకే చెప్పింది. విజయవాడలో మాత్రం ఒకింత అనుమానంగానే కనిపిస్తుంది. ఎందుకంటే విజయవాడ నగరం అతి పెద్ద పల్లెటూరుగా పిలుస్తారు. దీంతో పాటు రాజధాని అమరాతి నిర్మాణం పూర్తవ్వడానికి ఎన్నేళ్లు సమయం పడుతుందో తెలియదు. సందర్శకుల సంఖ్య కూడా రోజుకు విజయవాడలో తక్కువగానే ఉంటుంది. ఎటు వెళ్లినా విజయవాడలో పది కిలోమీటర్ల దూరం మాత్రమే కావడంతో ఎక్కువ మంది సొంత వాహనాలపైనే ఆధారపడతారు. బిజినెస్ పరంగా చిన్న చిన్న వ్యాపారులు విజయవాడకు తరచూ వస్తుంటారు తప్పించి టూరిజం కేంద్రంగా మాత్రం చూడరు. అందుకే ఇక్కడ మెట్రో రైలు ఎంత మేరకు సక్సెస్ అవుతుందన్నది మాత్రం సందేహంగానే కనిపిస్తుంది. గన్నవరం నుంచి పండిట్ నెహ్రూ బస్టాండ్ వరూ, పండిట్ నెహ్రూ బస్టాండ్ నుంచి అమరావతి, పండిట్ నెహ్రూ బస్టాండ్ నుంచి పెనమలూరు వరకూ మూడు కారిడార్లలో మెట్రో రైలు నిర్మాణం చేపట్టాలని ఉత్తర్వుల్లో పేర్కొన్నారు. తొలి దశకు సంబంధించి 1,152 కోట్ల రూపాయలతో భూసేకరణ చేయగా, మొత్తం 11,009 కోట్ల రూపాయల వ్యయంతో మెట్రో రైలు నిర్మాణం చేపట్టనున్నారు. మరి సక్సెస్ అవుతుందా? లేదా? చూడాల్సి ఉంది.

షణ్ముఖ
వెలుగు
ప్రతి వార్త వెలుగు వైపు
తెలుగు దినపత్రిక
ప్రకాశం

# అధికారం లేకున్న తరగని ఆదరణ

(షణ్ముఖ వెలుగు, యర్రగొండపాలెం ఇన్‌ఛార్జి, శ్రీశైలం)

యర్రగొండపాలెం నియోజకవర్గ ఎమ్మెల్యే తాటిపర్తి చంద్రశేఖర్ నిరంతరం ప్రజలతో మమేకం అవుతూ అందరికీ అందుబాటులో ఉంటూ, వారి సమస్యలు విని పరిష్కరించేందుకు సొంత కుటుంబ సభ్యునిలా నేనున్నానని భరోసాను కల్పిస్తూ ప్రజల గుండెల్లో చెరగని ముద్ర వేసుకున్నాడు. ప్రజల చేత ప్రజల కొరకు ఎన్నుకోబడిన ఎమ్మెల్యే, ప్రజా ప్రతినిధి అంటే ఎలా ఉండాలో క్షేత్రస్థాయిలో ఆచరణలో అమలు చేసి చూపిస్తూ తనను నమ్మి గెలిపించిన ప్రజలకు రుణపడి ఉంటూ ప్రజల కష్టసుఖాల్లో పాలుపంచుకుంటూ శభాష్ తాటిపర్తి అనిపించుకుంటున్నాడు. వైయస్సార్సీపి అధిష్టానం తాడిపత్రి చంద్రశేఖర్కు ఎర్రగొండపాలెం సమన్వయకర్తగా బాధ్యతలు అప్పజెప్పిన నాటి నుండి నేటి వరకు ఎర్రగొండపాలెం నియోజకవర్గ ఐదు మండలాల ప్రజలకు అందుబాటులో ఉంటూ పార్టీ కార్యాలయాలను ఏర్పాటు చేసి పార్టీపరమైన అన్ని విషయాలకు వేదికగా కార్యాలయాలను ఉపయోగించుకుంటూ పార్టీ నేతలకు నుంచి క్షేత్రస్థాయి కార్యకర్త వరకు తనతో మాట్లాడే అవకాశం కల్పిస్తూ ఎవరితోనైనా మాట్లాడి వారికి వచ్చిన సమస్యలను పరిష్కరించేందుకు తన పరిధిలో ఉండే విషయాలను సైతం చర్చించేందుకు అవకాశం కల్పించేలా పరిస్థితులను కల్పిస్తూ అందరికీ అందుబాటులో ఉంటూ ప్రజా ప్రతినిధిగా ప్రజల చేత మా మంచి ఎమ్మెల్యే అనిపించుకుంటున్నారు. పేదలకు ఆర్థిక సహాయం అందిస్తూ సాయం చేయండి అన్నా అని అడిగిన ప్రతి ఒక్కరిని కాదనకుండా సాయం చేసే గుణాన్ని ఆచరణలో అమలు చేస్తుండడం విశేషం. ఇటీవల జరిగిన సార్వత్రిక ఎన్నికలకు ముందు నుండే 5 మండలాల ప్రజల కోసం ఎర్రగొండపాలెం లో ఉచితంగా ఆహారాన్ని పే దలందరికీ అందించి పేదల ఆకలి తీర్చిన గుణవంతుడిగా ఇప్పటికీ ప్రజలందరూ చెప్పుకునేలా తలలో నాలుకలా మారినట్లు ప్రజలు చెప్పుకుంటున్నారు. ఎన్నికల సమయంలో తనకు అండగా నిలచి ఆదరించి గెలిపించిన ప్రజలకు పార్టీ కార్యకర్తలకు నాయకులకు అనునిత్యం పిలిచిన వెంటనే నేనున్నానంటూ అక్కున చేర్చుకుని ఆదరించేలా ఆదరణ పొందేలా తమకు అందుబాటులో ఉంటున్న తమ నేతను తమ నేత వ్యక్తం నేత వ్యక్తిత్వాన్ని గుణగణాలను పార్టీ కార్యకర్తలు మనస్ఫూర్తిగా మెచ్చుకుంటున్నారు. ఎమ్మెల్యేగా ఉన్న దర్పాన్ని, అధికారాన్ని వదిలివేసి సాధారణ పౌరునిలా బాధ్యతగా మెలుకుతూ అటు అధికార యంత్రాంగం తోను ఇటు ప్రజలతోనూ సమన్వయం చేసుకుంటూ ప్రభుత్వ వైఫల్యాలను ఎప్పటికప్పుడు ఎండగడుతూ వైసీపీ శ్రేణులకు కార్యకర్తలకు భరోసాన్నిస్తూ జరుగుతున్న అన్యాయాన్ని నేరుగా ప్రశ్నిస్తూ ఉన్నతాధికారుల దృష్టికి విషయాలను తీసుకువెళ్లి రాజ్యాంగబద్ధంగా ప్రజలకు దక్కాల్సిన ఫలాలను అందరికీ అందేలా న్యాయం చేయమని ప్రభుత్వాన్ని ప్రశ్నిస్తూ ప్రజల తరఫున యందాకైనా నిలబడేందుకు కంకణం కట్టుకున్నానని చెప్పకనే చెబుతూ అమలుచేసి ప్రజల పక్షాన నిలబడ్డ నేతగా ఎర్రగొండపాలెం నియోజకవర్గంలో పార్టీ అధిష్టానం తనకిచ్చిన బాధ్యతను విలువను సద్వినియోగం చేసుకొని ఆదర్శ నేతగా ప్రజా ప్రతినిధి అంటే ఎలా ఉండాలో అలా ఉంటూ తన పదవికి నూరు శాతం కట్టుబడి ఉంటూ ప్రజల కోసమే నేను అనేలా ఉంటున్నాడని ప్రతిపక్ష నాయకుల చేత ప్రశంసలు పొందుతూ ఉండడం విశేషం. ప్రధానంగా ఇటీవల జరిగిన సార్వత్రిక ఎన్నికల పోలింగ్ పెరిగిన నాటి నుండి నేటి వరకు వైసీపీ శ్రేణులపై జరిపిన దాడులలో తీవ్రంగా గాయపడి మెరుగైన ఆసుపత్రుల్లో వైద్యం పొందుతున్న వారిని నేరుగా సందర్శించి బాధ్యత కుటుంబ సభ్యులతో మాట్లాడి వారికి అయ్యే వైద్య ఖర్చులను తానే భరిస్తానని వారికి ధైర్యాన్ని కల్పిస్తూ అక్కడి వైద్యులతో మాట్లాడి ఆ కుటుంబాలకు అండగా ఉన్న తీరును బాధ్యత కుటుంబ సభ్యులు మరోసారి పొందేలా నేతంటే ఇలా ఉండాలి అని గర్వించేలా చెప్పుకునే స్థాయికి తాడిపత్రి చంద్రశేఖర్ ఎదిగిన తీరు ఇతర ప్రజా ప్రతినిధులకు, పాలక పక్షానికి ఆదర్శంగా ఉందంటే అతిశయోక్తి లేదని జనం చెప్పుకుంటున్నారు. ఇలా ప్రజా ప్రతినిధి అధికారపక్షమైనా పాలక పక్షమైన ప్రజల్లోకి ఇంతగా చర్చుకుని వెళ్లి చొరవ తీసుకొని వారి పట్ల ప్రేమను, అనురాగాన్ని చూపుతున్న వైనాన్ని , ప్రజల చేత పొందుతున్న ఆదరణను చూసి ఇతర నేతలే ఈర్ష పడేలా తాను వెతు కుతున్న తీరును వైసిపి అధిష్టానం గుర్తించి పార్టీలో కీలకమైన పదవిని అప్పజెప్పి, ప్రోత్స హిస్తున్న తీరును కూడా ఎర్రగొండపాలెం వైసీపీ శ్రేణులు గర్వించ దగ్గ విషయంగానే చెప్పవచ్చు.




# రెవెన్యూ సదస్సులు పటిష్టంగా నిర్వహించాలి

## రాష్ట్ర రెవెన్యూ శాఖ మంత్రి అనగాని సత్యప్రసాద్



(షణ్ముఖ వెలుగు, ఒంగోలు, డిసెంబర్ 4)

ఈ నెల 6వ తేదీ నుండి రాష్ట్ర వ్యాప్తంగా నిర్వహించనున్న రెవెన్యూ సదస్సులు పటిష్టంగా నిర్వహించేలా జిల్లా కలెక్టర్లు ప్రత్యేక దృష్టి సారించాలని రాష్ట్ర రెవెన్యూశాఖ మంత్రి అనగాని సత్యప్రసాద్ పేర్కొన్నారు. బుధవారం ఉదయం రాష్ట్ర రెవెన్యూశాఖ మంత్రి అనగాని సత్య ప్రసాద్, అన్ని జిల్లాల కలెక్టర్లతో వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించి ఈ నెల 6వ తేదీ నుండి వచ్చే నెల 8వ తేదీ వరకు రాష్ట్ర వ్యాప్తంగా నిర్వహించనున్న రెవెన్యూ సదస్సుల ఏర్పాట్లుపై తగు సూచనలు ఆదేశాలు జారిచేశారు. రెవెన్యూ సదస్సుల్లో రెవెన్యూ సమస్యలకు పరిష్కారం చూపేలా జిల్లా కలెక్టర్లు ప్రత్యేక దృష్టి సారించాలన్నారు. జిల్లాలోని ప్రతి గ్రామ పంచాయతీలో రెవెన్యూ సదస్సు జరిగేలా జిల్లా కల్లెక్టర్లు చర్యలు చేపట్టాలన్నారు. రెవెన్యూ సదస్సుల్లో ప్రజా ప్రతినిధులను కూడా భాగస్వాములను చేయాలని సూచించారు. ఒంగోలు కలెక్టరేట్ నుండి ఈ వీడియో కాన్ఫరెన్స్‌లో పాల్గొన్న జిల్లా కలెక్టర్ ఏ తమీమ్ అన్సారియా మాట్లాడుతూ జిల్లాలోని 826 రెవెన్యూ గ్రామాల్లో 298 రెవెన్యూ గ్రామాల్లో రీ సర్వే పూర్తికావడం జరిగిందని రాష్ట్ర రెవెన్యూశాఖ మంత్రికి వివరించారు. భూ సమస్యలపై మొత్తం 8,889 అర్జీలు రావడం జరిగిందని, అందులో 6,283 అర్జీలు సర్వే సంబంధిత అంశాలపై రావడం జరిగిందని తెలిపారు. కనిగిరి డివిజన్ పరిధిలోని 4 మండలాల్లో ఎక్కువ అర్జీలు వచ్చినట్లు కలెక్టర్ తెలిపారు. జిల్లాలోని అన్నీ గ్రామ పంచాయతీల్లో రెవెన్యూ (తరువాయి 4లో...)

# మాజీ ముఖ్యమంత్రి, మాజీ గవర్నర్ డాక్టర్ కొణిజేటి రోశయ్య వర్ధంతి

(షణ్ముఖ వెలుగు, ఒంగోలు, డిశంబర్ 4)

హైదరాబాద్ హైటెక్ సిటీ ఎక్సిబిషన్ సెంటర్‌లో జరిగిన మాజీ ముఖ్యమంత్రి, మాజీ గవర్నర్, స్వర్గీయ డాక్టర్ కొణిజేటి రోశయ్య తృతీయ వర్ధంతి సభలో తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి అనుముల రేవంత్‌రెడ్డి, తెలంగాణ రాష్ట్ర మంత్రులు బట్టి విక్రమార్క, ఉత్తమ్ కుమార్‌రెడ్డి, కోమటిరెడ్డి వెంకటరెడ్డి, డి శ్రీధర్‌బాబు, పొన్నం ప్రభాకర్, ఆంధ్రప్రదేశ్ మంత్రి టిజి భరత్ ,మాజీ రాజ్యసభ సభ్యులు టీజి వెంకటేష్, జిఎమ్ఆర్ గ్రూప్ చైర్మన్ గ్రంథి మల్లికార్జునతో కలసి రాష్ట్ర మాజీ మంత్రి శిద్దా రాఘవరావు పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో ఆంధ్రప్రదేశ్, తెలంగాణ రాష్ట్రాలకు చెందిన ఎమ్మెల్యే, ఎమ్మెల్సీ సభ్యులు, ప్రజా ప్రతినిధులు, కీర్తిశేషులు రోశయ్య కుమారులు కొణిజేటి శివ సుబ్బారావు, (తరువాయి 4లో...)





# విపత్తులను సమర్ధంగా ఎదుర్కొనేలా ప్రభుత్వ యంత్రాంగం సిద్ధంగా ఉండాలి

## రాష్ట్ర హెూం, విపత్తుల నిర్వహణ శాఖ మంత్రి అనిత




(షణ్ముఖ వెలుగు, ఒంగోలు, డిసెంబర్ 4)

విపత్తులను సమర్ధంగా ఎదుర్కొనేలా ప్రభుత్వ యంత్రాంగం ఎల్లవేళలా సర్వసన్నద్ధంగా ఉండాలని రాష్ట్ర హెూం, విపత్తుల నిర్వహణ శాఖ మంత్రి వి అనిత అన్నారు. ఈ దిశగా బుధవారం అన్ని జిల్లాల కలెక్టర్లతో ఆమె వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు. ప్రకాశం భవనం నుంచి కలెక్టర్ ఏ తమీమ్ అన్సారియాతో పాటు జాయింట్ కలెక్టర్ ఆర్ గోపాలకృష్ణ, డిఆర్ఓ బి చిన ఓబులేసు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా హెూం మంత్రి మాట్లాడుతూ విపత్తుల సమయంలో ప్రాణ నష్టం జరగకుండా చూడటం అత్యంత ప్రాధాన్యమని స్పష్టం చేశారు. ఇందుకోసం డ్రోన్లు వంటి సాంకేతిక పరిజ్ఞానాన్ని కూడా సమర్ధంగా వినియోగించుకోవాల్సి ఉంటుందన్నారు. స్థానిక నీటి వనరులపై శిథిలావస్థలో ఉన్న చప్టాలను గుర్తించి వాటి పునర్నిర్మాణానికి అవసరమైన అంచనాలను ప్రభుత్వానికి పంపించాలని ఆమె చెప్పారు. అదేవిధంగా శిథిలావస్థలో ఉన్న ఇళ్లను కూడా గుర్తించి సమగ్ర డేటాను స్థానికంగా అందుబాటులో పెట్టుకోవాలని అన్నారు. వరదలు, ముంపు సమయంలో తరలించే ప్రజల కోసం పునరావాస కేంద్రాలతో పాటు వారి పశువులను కూడా పెట్టడానికి అవసరమైన షెడ్లు అవసరమని పలువురు కలెక్టర్లు సూచించగా, ఈ దిశగా ప్రతిపాదనలు పంపించాలని హెూం మంత్రి చెప్పారు. విపత్తులను ఎదుర్కోవటానికి అవసరమైన స్టాండర్డ్ ఆపరేటింగ్ ప్రొసీజర్ (ఎస్.ఓ.పి) ముసాయిదాను అన్ని జిల్లాలకు పంపుతామని, వాటిని పరిశీలించి అవసరమైన సూచనలు, సలహాలు ఇవ్వాలని ఆమె చెప్పారు. విపత్తుల సమయంలో ఉపయోగపడేలా గతంలో ఎంపిక చేసిన స్థానికులకు అవసరమైతే మరోసారి శిక్షణ ఇచ్చే విషయం కూడా పరిశీలిస్తామన్నారు. గత అనుభవాలను, డేటాను, స్థానిక పరిస్థితులను పరిగణనలోకి తీసుకొని ఎలాంటి పరిస్థితి తలెత్తినా సమర్ధంగా ఎదుర్కొనేలా సిద్ధంగా ఉండాలని ఆమె స్పష్టం చేశారు. ఈ వీడియో కాన్ఫరెన్స్‌లో ఆర్డిఓ లక్ష్మీ ప్రసన్న, డిపిఓ వెంకట నాయుడు, సిపిఓ వెంకటేశ్వర్లు, జిల్లా పశుసంవర్ధక అధికారి బేబీ రాణి, జిల్లా వైద్యాధికారి పద్మజ, జిల్లా మత్స్య శాఖాధికారి చంద్రశేఖర్‌రెడ్డి, ఏపీసిపిడిసిఎల్ ఎస్ఈ రమేష్, రోడ్లు భవనాలశాఖ ఎస్ఈ దేవానంద్, ఇరిగేషన్ ఎస్ఈ వరలక్ష్మి, డిప్యూటీ ట్రాన్స్పోర్ట్ కమిషనర్ సుశీల, ఏపిఎంఐపి ప్రాజెక్ట్ డైరెక్టర్ పీవీ రమణ, హౌసింగ్ పీడి శ్రీనివాస ప్రసాద్, జిల్లా పరిశ్రమల కేంద్రం జిఎం శ్రీనివాసరావు, జిల్లా పర్యాటక అధికారి బెనహర్, పలు శాఖల ఉన్నతాధికారులు పాల్గొన్నారు.



# డిప్యూటీ స్పీకర్ రఘురామకృష్ణంరాజు కేసులో స్పీడు పెంచిన ఎస్పీ ఏ ఆర్ దామోదర్

(షణ్ముఖ వెలుగు, ప్రకాశం, డిశంబర్ 4)

డిప్యూటీ స్పీకర్ రఘురామ కృష్ణంరాజు పై కస్టడీలో టార్చర్ చేసిన కేసులో దర్యాప్తును ప్రకాశం జిల్లా ఎస్పీ ఏ ఆర్ దామోదర్ స్పీడ్ పెంచారు. కస్టోడియల్ టార్చర్ కేసులో గత నెలలో రిటైర్డ్ ఏఎస్పీ విజయ్ పాల్ ని అరెస్ట్ చేసి రిమాండ్‌కు పంపించడం జరిగింది .

బుధవారం గుంటూరు జిజిహెచ్ నుండి ఒంగోలు ఎస్పీ కార్యాలయంకి వచ్చిన సిబ్బందిని రఘురామ పై కస్టోడియల్ టార్చర్







# మాజీ ముఖ్యమంత్రి, మాజీ గవర్నర్ డాక్టర్ కొణిజేటి రోశయ్య వర్ధంతి

కొణిజేటి శ్రీనారాయణమూర్తి, పైడా కృష్ణ ప్రసాద్ ,ఫెడరేషన్ ఆఫ్ ఆవోపా ఇండియా సభ్యులు, తెలంగాణ రాష్ట్ర ఆర్యవైశ్య మహాసభ ప్రెసిడెంట్, ఫెడరేషన్ ఆఫ్ ఆల్ ఇండియా ఆర్యవైశ్య మహా సభ అమరవాడి లక్ష్మి నారాయణ, జాతీయ ప్రెసిడెంట్ ఆవోపా ఫెడరేషన్ ఆఫ్ ఇండియా బెల్లి శ్రీధర్, వ్యాపార వాణిజ్య రంగాలకు చెందిన ప్రముఖులు పాల్గొన్నారు.



# రెవెన్యూ సదస్సులు పటిష్టంగా నిర్వహించాలి

సదస్సులు పటిష్టంగా నిర్వహించేలా అవసరమైన చర్యలు తీసుకోవడంతో పాటు రెవెన్యూ సమస్యలు ఎక్కువగా వున్న గ్రామాల్లో రెండు రోజులు రెవెన్యూ సదస్సులు నిర్వహించేలా ప్రణాళికలు రూపొందించినట్లు కలెక్టర్ తెలిపారు. ఈ వీడియో కాన్ఫరెన్స్‌లో జాయింట్ కలెక్టర్ ఆర్ గోపాల కృష్ణ, జిల్లా రెవెన్యూ అధికారిచిన ఓబులేసు, కలెక్టరేట్ ల్యాండ్ సెక్షన్ అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

# డిప్యూటీ స్పీకర్ రఘురామకృష్ణంరాజు కేసులో స్పీడు పెంచిన ఎస్పీ ఏ ఆర్ దామోదర్



కేసులో అప్పట్లో నివేదిక ఇచ్చిన జిజిహెచ్ ఆర్ఎంఒ సతీష్ కుమార్, అసిస్టెంట్ ప్రొఫెసర్ రాజేంద్ర, ఇసిజి టెక్నీషియన్ నాగరాజుని ఎస్పీ దామోదర్ విచారించారు. ముగ్గురు తెలిపిన వైద్య నివేదికల పై ఉదయం నుండి సాయంత్రం వరకు ముగ్గురుని విచారించిన ఎస్పీ పలు కీలక అంశాలపై ప్రశ్నలు అడిగి సమాచారం సేకరించినట్లు తెలుస్తోంది. సూపర్నెంట్ ప్రభావతి కూడా విచారణకి హాజరు కావాల్సి ఉంది.

# వైసీపీ పార్టీ కార్యాలయంలో నియోజకవర్గ స్థాయి నేతల సమావేశం

(షణ్ముఖ వెలుగు, కనిగిరి టౌన్, డిసెంబర్ 4)

కనిగిరి నియోజకవర్గం పరిధిలోని వైసిపి ముఖ్య నాయకుల సమావేశం పార్టీ కార్యాలయంలో బుధవారం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా కనిగిరి నియోజకవర్గ వైసిపి ఇన్చార్జి దద్దాల నారాయణ యాదవ్ పాల్గొన్నారు. ఈ కార్యక్రమానికి అధ్యక్షుడిగా కనిగిరి మున్సిపల్ చైర్మన్ అబ్దుల్ గఫూర్ వ్యవహరించారు. ఈ సందర్భంగా నియోజకవర్గ పరిధిలో పార్టీ కార్యక్రమాలు నూతన కమిటీల ఏర్పాటు పై చర్చ త్వరలో నూతన కమిటీ ఏర్పాటుతో నియోజకవర్గంలో వైసీపీ పార్టీ బలోపేతం చేస్తామని ఇన్చార్జి దద్దాల నారాయణ యాదవ్ అన్నారు. పార్టీ పిలుపునిచ్చే ప్రతి కార్యక్రమం నియోజకవర్గంలో అందరిని కలుపుకొని ముందుకు వెళ్తామని అన్నారు. ఈ కార్యక్రమంలో ఆరు మండలాల నాయకులు పాల్గొన్నారు.





# మీకోసం మీ సేవకై మీ ఇంటిటికి వస్తున్నా ఆదరించి, ఆశీర్వదించండి

## ఎటుచూసినా కిక్కిరిసిన జనం
## వేలాదిగా తరలివచ్చిన నెల్లూరు రూరల్ తెలుగుదేశంపార్టీ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు
## భారీ బహిరంగ సభను తలపించిన రామలింగాపురం సెంటర్
## కోటంరెడ్డి శ్రీధర్‌రెడ్డి స్ఫూర్తితో గడప గడపకు కోటంరెడ్డి గిరిధర్‌రెడ్డి



(షణ్ముఖ వెలుగు, నెల్లూరు, డిశంబర్ 4)

గత పదేళ్లలో రూరల్ ఎమ్మెల్యే కోటంరెడ్డి శ్రీధర్ రెడ్డి 4 సార్లు ప్రతి ఇంటికి వచ్చారు. కోటంరెడ్డి శ్రీధర్‌రెడ్డి స్ఫూర్తితోనే గడప గడపకు కోటంరెడ్డి గిరిధర్ రెడ్డి కార్యక్రమాన్ని ప్రారంభించానని టీడీపీ నాయకులు కోటంరెడ్డి గిరిధర్‌రెడ్డి అన్నారు. ఎన్నికలు ఉన్నా, లేకున్నా మేము నిరంతరం ప్రజల మధ్యలోనే ఉంటామని టీడీపీ నాయకులు కోటంరెడ్డి గిరిధర్‌రెడ్డి తెలిపారు. ఒక నమ్మకంతో రూరల్ నియోజకవర్గ ప్రజలు ముచ్చటగా మూడవసారి కోటంరెడ్డి శ్రీధర్‌రెడ్డిని ఎమ్మెల్యేగా గెలిపించారన్నారు. నెల్లూరు రూరల్ నియోజకవర్గ ప్రజల ఆకాంక్షలకు అనుగుణంగా పనిచేయ డమే మా అజెండా అని ఆయన స్పష్టం చేశారు. తొలి రోజు గడప గడ పకు కోటంరెడ్డి గిరిధర్‌రెడ్డి కార్య క్రమానికి వేలాదిగా విచ్చేసి, తనను ఆశీర్వదించిన ప్రతి ఒక్క నెల్లూరు రూరల్ నియోజకవర్గ తెలుగుదేశం పార్టీ నాయకులు, కార్యకర్తలు, అభిమానులకు పేరు పేరునా హృదయపూర్వక ధన్యవాదాలు తెలియజేస్తున్నట్లు తెలిపారు.





# బంగ్లాదేశ్‌లో హిందువులకు రక్షణ కల్పించాలి

## హిందూ సంఘాల డిమాండ్



(షణ్ముఖ వెలుగు, మార్కాపురం ఇన్‌ఛార్జి, డిశంబర్ 4)

పొరుగునే ఉన్న బంగ్లాదేశ్లో మైనార్టీలైన హిందువులను చిత్రహింసలకు గురి చేస్తున్న సంఘటనల పట్ల హిందూ సంఘాలు తీవ్ర నిరసన వ్యక్తం చేశాయి. బంగ్లాదేశ్ లో హిందువులపై దాడులను నిరసిస్తూ బుధవారం మార్కాపురం పట్టణంలో పలు హిందూ సంఘాల ప్రతినిధులు నిరసన ప్రదర్శన నిర్వహించి, సబ్ కలెక్టర్ కు మెమోరాండం అందజేశారు. పట్టణం లోని శ్రీ లక్ష్మీ చెన్నకేశవస్వామి దేవస్థానం నుండి సబ్ కలెక్టర్ కార్యాలయం వరకు నిరసన ప్రదర్శన నిర్వహించిన అనంతరం సబ్ కలెక్టర్ వెంకట త్రివినాగ్ కు వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా విశ్వహిందూ పరిషత్ జిల్లా గౌరవ అధ్యక్షులు గోపాలుని హరిహరరావు, జిల్లా అధ్యక్షులు ఇమ్మడిశెట్టి చిన్న వీరారావులు మాట్లాడుతూ బంగ్లాదేశ్ లోని హిందూ దేవాలయాల పైన, హిందూ దుకాణాల పైన, హిందూ కుటుంబాల పైన మెజార్టీ వర్గీయులైన ముస్లింలు దాడి చేయడాన్ని తీవ్రంగా ఖండించారు భారత ప్రభుత్వం వెంటనే బంగ్లాదేశ్ పాలకులపై, అంతర్జాతీయ ప్రమాణాలకు అనుగుణంగా చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. భారతదేశంలో మైనార్టీలకు హక్కులు కల్పిస్తూ రక్షణ కల్పిస్తుంటే బంగ్లాదేశ్లో మైనార్టీలను తీవ్రంగా అణిచి వేయడాన్ని ఆయన తప్పుపట్టారు. ఈ కార్యక్రమంలో విశ్వహిందూ పరిషత్ నాయకులు యక్కలి కోటేశ్వరరావు, నర్లా వెంకటరెడ్డి, బిజెపి నాయకులు పివి కృష్ణారావు, దేవిశెట్టి చంద్రశేఖర్, ఇస్కాన్ ప్రతినిధులు గాయం దశరథ రామిరెడ్డి, కిషోర్,హిందూ సంఘాల ప్రతినిధులు నారాయణ చార్యులు, అశోక్, మేడ ప్రసాదు, రామకృష్ణ, అపర్ణ, తదితరులు పాల్గొన్నారు.

# ఘంటసాల విగ్రహం ఆవిష్కరణ



(షణ్ముఖ వెలుగు, పొదిలి, డిశంబర్ 4)

చలన చిత్ర నేపథ్య గాయకులు, గాన గంధర్వులు పద్మశ్రీ ఘంటసాల వెంకటేశ్వరరావు 102వ జయంతి సందర్భంగా ఆయన విగ్రహాన్ని ఆవిష్కరించారు. పొదిలి మున్సిపల్ కమిషనర్ పూసల శ్రీనివాసులు ఘంటసాల జయంతి వేడుకలు స్థానిక త్యాగరాజ నగర్‌లో డిసెంబర్ 4వ తేది బుధవారం పొదిలిలో నిర్వహిస్తున్నట్లు చైతన్య కళా స్రవంతి వ్యవస్థాపక అధ్యక్షులు నాగశ్రీ అన్నారు. 4వ తేదీన ఉదయం 10 గంటలనుండి రాత్రి పది గంటల వరకు వివిధ రకాల సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహిస్తున్నట్లు నాగశ్రీ సతీమణి ప్రసున అన్నారు. డాక్టర్ ఏఎస్ రహంతుల్లాచే ఘంటసాల అష్టావధానం జరుగుతుందని అన్నారు. అంతే కాకుండా గీతం యూనివర్శిటీ హైదారాబాద్‌లో అసిస్టెంట్ ప్రొఫెసర్‌గా విధులు నిర్వహిస్తూ నాట్యంలో డాక్టరేట్ పొందిన గొప్ప నర్తకి కీర్తి శేషులు వేంపటి చినసత్యం మనవరాలు బహుముఖ ప్రజ్ఞాశాలి డాక్టర్ వల్లూరి లలితా సిందురి చే నృత్యాప్రదర్శన ఏర్పాటు చేసినట్లు వారు తెలిపారు. కాకినాడకు చెందిన ప్రముఖ గాయకులు వానపల్లి ప్రభాకర్ మాట్లాడుతూ ఘంటసాల జయంతి సందర్భంగా పొదిలి లో ఇంత పెద్ద కార్యక్రమం నిర్వహించడం చాలా గొప్ప విషయం అని రాష్ట్రం నలుమూలల నుంచి గాయని, గాయకులు విచేస్తున్నట్లు తెలిపారు.

# వైస్ సర్పంచ్ వెంకట సుబ్బయ్య కుటుంబాన్ని పరామర్శించిన ఎమ్మెల్యే తాటిపర్తి



(షణ్ముఖ వెలుగు, పుల్లలచెరువు, డిశంబర్ 4)

మండలంలోని నాయుడుపాలెం గ్రామ వైఎస్ఆర్సీపీ నాయకులు వైస్ సర్పంచ్ ముటుకూరి వెంకట సుబ్బయ్య ఇటీవల మృతి చెందిన విషయం తెలిసిందే. కాగా బుధవారం యర్రగొండపాలెం ఎమ్మెల్యే తాటిపర్తి చంద్రశేఖర్ నాయుడుపాలెం లోని వెంకట సుబ్బయ్య చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. అనంతరం కుటుంబ సభ్యులను పరామర్శించారు. ఎమ్మెల్యే వెంట సర్పంచ్ ఆవుల కోటిరెడ్డి, సొసైటి అధ్యక్షుడు గాలిరెడ్డి, ఉమామహేశ్వరరెడ్డి, దోమకాల వెంకటేశ్వర్లు, రోశిరెడ్డి, ఎస్సి పాలెం వైఎస్ఆర్సీపీ నాయకులు, తదితరులు పాల్గొన్నారు.

# 104లోనే రూ.175 కోట్లు దోచేస్తే... 108లో ఇంకెంతో



(షణ్ముఖ వెలుగు, నెల్లూరు, డిశంబర్ 4)

**ట్రస్టు పేరుతో సేవ చేయాల్సిందిపోయి ఘోరమైన పాపాలు చేసిన అరబిందో**
**విజయసాయిరెడ్డి కుటుంబసభ్యులకు ప్రత్యేక చట్టాలుండవ్**
**అమాయకుల ప్రాణాలను బలితీసుకున్న అరబిందో సంస్థ యాజమాన్యానికి కఠినశిక్షలు పడాలి**
**పేదల విషయంలో ఇంకెవరైనా తప్పు చేయాలంటే వణుకు పుట్టాలి**
**108, 104 సర్వీసుల నిర్వహణలో జరిగిన అక్రమాలపై సీబీఐ లేదా సీఐడీ విచారణ జరిపించాలని ప్రభుత్వానికి విజ్ఞప్తి చేస్తున్నా**
**సర్వేపల్లి ఎమ్మెల్యే సోమిరెడ్డి చంద్రమోహన్‌రెడ్డి**

గతంలో సత్యం రామలింగరాజు, జీవీకే సంస్థలు 108 సర్వీసులను సమర్థవంతంగా నిర్వహించి రోల్ మోడల్ గా నిలిచాయని,2019లో 108, 104 అంబులెన్సుల బాధ్యతను జీవీకే నుంచి అరబిందో సంస్థ చేజిక్కించుకుందనిసర్వేపల్లి ఎమ్మెల్యే సోమిరెడ్డి చంద్రమోహన్ రెడ్డి అన్నారు.అరబిందో రంగంలోకి దిగినప్పటి నుంచి ప్రభుత్వం చెల్లించే నిర్వహణ ఖర్చులను అమాంతంగా రెట్టింపు చేశార.ు.ట్రస్టు ఆధ్వర్యంలో సేవా దృక్పథంతో అందించాల్సిన సేవలను అరబిందో వ్యాపారమయం చేసేసింది..సేవను వదిలేసి దోపిడీలోకి వెళ్లిపోయారు.2019 వరకు ఒక్కో 108 అంబులెన్సుకు పాతదైనా, కొత్తదైనా నెలకు జీవీకేకి రూ.1.30 లక్షలు చెల్లిస్తుంటే అరబిందో వచ్చిన తర్వాత పాత వాహనానికి రూ.2.28 లక్షలు, కొత్త వాహనానికి రూ.1.78 లక్షలకు పెంచారు .104 అంబులెన్ కు నెలకు రూ.1.80 లక్షలు చెల్లించేలా ప్రభుత్వం ఒప్పందం చేసుకుందన్నారు.104 అంబులెన్స్ నిర్వహణకు సంబంధించి అరబిందో సంస్థ రూ.175 కోట్లు అదనంగా వసూలు చేసిందని అధికారుల విచారణలో తేలిందన్నారు. ఒక్క 104 అంబులెన్సులకు సంబంధించి రూ.175 కోట్లు దోచేస్తే...ఇక 108 అంబులెన్సుల విషయంలో ఎన్ని కోట్లు తిన్నారోనని ఆరోపించారు.108 సర్వీసులకు సంబంధించి గోల్డెన్ అవర్ పాటించలేదని కూడా కాగ్ నివేదిక స్పష్టం చేసిందన్నారు. రెండున్నరేళ్ల కాలంలో 34 లక్షలకు పైగా కేసులకు సంబంధించి 17.80 లక్షల మంది పేషెంట్ల విషయంలో గోల్డెన్ అవర్ పాటించలేదని వెల్లడించిందన్నారు. ప్రమాదానికి గురైన బాధితుడు గంట లోపు ఆస్పత్రికి చేరితే గోల్డెన్ అవర్ గా వరల్డ్ హెల్త్ ఆర్గనైజేషన్ పరిగణిస్తుందన్నారు. అంబులెన్సుకు నెలకు రూ.లక్ష అదనంగా తీసుకుంటున్నా 67 శాతం కంటే ఎక్కువ కేసుల్లో గోల్డెన్ అవర్ లో ఆస్పత్రికి చేర్పించడంలో నిర్లక్ష్యం చేశారన్నారు. 108 సర్వీసులకు 731 అంబులెన్సులు ఉంటే సరైన నిర్వహణ సరిగా లేక రోజుకు సుమారు 150 వాహనాలను ఐడిల్ గా పెట్టి సేవలకు వినియోగించలేదు,ఒక్కో అంబులెన్సు రోజుకు కనీసం 4 కేసులకు అటెండ్ కావాలి. ఈ లెక్కన 150 వాహనాలను నడపకపోతే ఎంత మందికి 108 సేవలు దూరమయ్యాయన్నారు.ఒక వ్యక్తిని మరో వ్యక్తి చంపితే పాత ఐపీసీ సెక్షన్ 302 చట్టం ప్రకారం జైలుకు పంపి జీవితఖైదు విధిస్తారు. కొన్ని కేసుల్లో మరణశిక్షలు పడిన సందర్భాలూ ఉన్నాయి, దర్యాప్తు సంస్థల నివేదికలన్నీ పరిశీలించిన తర్వాత 2.5 ఏళ్ల కాలంలో సుమారు 34 లక్షల కేసులకు సంబంధించి 17.80 లక్షల మందిని గోల్డెన్ అవర్ లో ఆస్పత్రులకు తరలించలేకపోయారని తేలిపోయిందన్నారు. ఆ 17.80 లక్షల మందిలో ఎన్ని ప్రాణాలు గాలిలో కలిసిపోయాయో,ట్రస్టు పేరుతో 104, 108 అంబులెన్స్ బాధ్యతలను అరబిందో చేపట్టి సుమారు రూ.400 కోట్లు వరకు దోచేయడంతో పాటు ఎందరో అమాయకుల ప్రాణాలు బలితీసుకుందన్నారు. విజయసాయిరెడ్డి వియ్యంకుడు రాంప్రసాద్ రెడ్డి, విజయసాయిరెడ్డి అల్లుడు రోహిత్ ఆధ్వర్యంలోని అరబిందో సంస్థ చేసిన పాపాలకు ఏ శిక్ష వేయాలి?కాసుల కక్కుర్తితో ప్రజాధనం దోపిడీ చేయడమే గాక అమాయకుల ప్రాణాలు తీసిన వారికి కఠినశిక్షలు పడాలి. ఒక ప్రాణం పోతేనే జీవితఖైదు, మరణశిక్షలు విధిస్తే వేలాది మంది ప్రాణాలు పోయేందుకు కారణమైన వారికి ఏ శిక్షలు విధించాలి.

పేదల ప్రాణాలు ప్రాణాలు కావా...వందల, వేల కోట్లు దోచుకునే అరబిందో కంపెనీ ప్రతినిధుల ప్రాణాలకు ప్రత్యేకత ఉందాఅన్నారు.పేదల ప్రాణాలను నిర్లక్ష్యం చేసే వారికి గుణపాఠం చెప్పేలా ప్రభుత్వం చర్యలు తీసుకోవాలని సీఎం చంద్రబాబు నాయుడికి, వైద్యశాఖ మంత్రి సత్యకుమార్ యాదవ్ కు విజ్ఞప్తి చేస్తున్నామన్నారు.రూ.25 వేలు లంచం తీసుకున్న తహసీల్దార్ ను క్షణాల్లో అరెస్ట్ చేస్తున్నారు..ఈ లెక్కన వందల కోట్లు దోచేసిన వారి విషయంలో ఎలా స్పందించాలి.

విజయసాయి రెడ్డి కుటుంబసభ్యులు కాబట్టి ప్రత్యేక చట్టాలుంటాయా?ప్రభుత్వం, అధికారులు ఈ అంశాన్ని సీరియస్ గా తీసుకుని కఠిన చర్యలు చేపట్టాలి. తప్పు చేసిన వారిని శిక్షించాలి..మోసపోయిన వారిని రక్షించాలి. ఇది ఆషామాషీ కేసు కాదు..సీబీఐ లేదా సీఐడీ ద్వారా సమగ్ర విచారణ జరపాలని డిమాండ్ చేశారు.

## నేషనల్ అచీవ్మెంట్ సర్వే పరీక్షల పరిశీలన





(షణ్ముఖ వెలుగు, కంభం, డిసెంబర్ 4)

జాతీయ సాధన సర్వేలో భాగంగా మండలంలోని 7 పరీక్ష కేంద్రాలలో బుధవారం నిర్వహించిన పరఖ్ రాష్ట్రీయ సర్వేక్షణ్ జాతీయ స్థాయి సామర్థ్యాల అంచనా పరీక్షలను ఎంఈఓ2 టి శ్రీనివాసులు పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయా కేంద్రాలలో పరీక్షకు హాజరైన విద్యార్థుల సంఖ్య, పరీక్ష కేంద్రంలోని సౌకర్యాలను పరిశీలించి, పరీక్షల నిర్వహణపై పరిశీలకులకు సూచనలు చేశారు. ఈ పరీక్షల ద్వారా జాతీయ స్థాయిలో విద్యార్థుల సామర్థ్యాలను అంచనా వేయనున్నట్లు, సమగ్ర జ్ఞానాభివృద్ధిలో సామర్థ్యాల అంచనాలను సమీక్షించనున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో సిఆర్పీలు మురళీమోహన్, బాబూరావు, శైలజ, వై శేఖర్, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

## స్నేహానికి విలువ నిచ్చే నాయకుడు జాగర్లమూడి రామారావు

**వివిధ రాజకీయ పార్టీలకు చెందిన నాయకులు పాత జ్ఞాపకాలను గుర్తు చేశారు**



(షణ్ముఖ వెలుగు, మద్రిపూడి, డిశంబర్ 4)

మండలంలోని వేమవరం గ్రామానికి చెందిన జాగర్లమూడి రామారావు ఇటీవల కాలంలో అకాల మరణం చెందారు. బుధవారం తన స్వగ్రామంలో జరిగిన సంస్మరణ సభలో చిన్ననాటి స్నేహితులు, వివిధ రాజకీయ పార్టీలకు చెందిన రాజకీయ స్నేహితులు రామారావు చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. స్నేహానికి విలువ నిచ్చే నాయకుడు రామారావు అంటూ పలువురు రాజకీయ పార్టీలకు చెందిన నాయకులు కొనియాడారు. రామారావుకి భార్య జ్యోతి, కుమారుడు కుమార్తె ఉన్నారు, రామారావు కమ్యూనిస్టు పార్టీ సిద్ధాంతాలతో తన శేష జీవితాన్ని ప్రారంభించారని గుర్తు చేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు షేక్ సైదా, జిల్లా తెలుగుదేశం పార్టీ అధికార ప్రతినిధి రేగుల వీరనారాయణ, వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు ఇనకొల్లు పిచ్చిరెడ్డి, శాంతిఆంధ్ర పత్రిక ఎడిటర్ గురిజాల బాబురావు, సీనియర్ జర్నలిస్టు బొమ్మినేని వెంకట నరసయ్య, వాకుమల్ల రమణారెడ్డి, ఎస్సీ విభాగం నాయకులు కిన్నెర యాకోబు, తదితరులు ఉన్నారు.

## తహసీల్దార్‌ను కలిసిన ఏపీఎన్జీవో అసోసియేషన్ సంఘం, ఏపీ ట్రెజరీ అసోసియేషన్ సంఘం



(షణ్ముఖ వెలుగు, మార్కాపురం టౌన్, డిశంబర్ 4)

మార్కాపురం ఎమ్మార్వో కె చిరంజీవిని వారి కార్యాలయంలో ఏపీఎన్జీ జీవో అసోసియేషన్ సంఘం, ఏపీ ట్రెజరీ అసోసియేషన్ సంఘం ఇతర ఉద్యోగులు మర్యాదపూర్వకంగా కలసి అభినందించారు. ఈ సందర్భంగా మార్కాపురం జేఏసీ చైర్మన్ డాక్టర్ బివి శ్రీనివాస్‌శాస్త్రి, సహాయ ఖజానాధికారి కెనడీ లు మాట్లాడుతూ ఉత్తమ ఉద్యోగి అవార్డు ప్రధమంగా మార్కాపురం మండలానికి తహశీల్దార్ చిరంజీవికి మార్కాపురం సబ్ కలెక్టర్ చేతుల మీదుగా ఇవ్వడం ఈ మండలానికి గర్వకారణంగా ఉందన్నారు. ఉద్యోగులందరూ సంతోషంగా ఉన్నారని రెవెన్యూ సేవలను ప్రజలకు అందించడంలో మార్కాపురం తహసీల్దార్ ఎల్లవేళలా ముందుంటున్నారని ప్రశంసించారు.

## దళితుడైన ప్రొఫెసర్ చంగయ్య పై బజరంగ్ దళ్ గుండాల దాడికి నిరసన

(షణ్ముఖ వెలుగు, ఒంగోలు, డిశంబర్ 4)

తిరుపతి వెంకటేశ్వర యూనివర్సిటీలోని ఇంజనీరింగ్ విభాగంలో పనిచేస్తున్న ప్రొఫెసర్ చంగయ్య పై బజరంగ్ దళ్ గుండాలు దాడి చేయడాన్ని పిడియస్ యు రాష్ట్ర అధ్యక్షులు కామ్రేడ్ ఎల్ రాజశేఖర్, ఐయఫ్‌టియు రాష్ట్ర కార్యదర్శి కామ్రేడ్ ఆర్ మోహన్, పిఓడబ్ల్యు రాష్ట్ర కార్యదర్శి కామ్రేడ్ బి పద్మ, కెయన్ పి యస్ స్ జిల్లా సహాయ కార్యదర్శి జార్జి తీవ్రంగా ఖండించారు. ప్రొఫెసర్ చంగయ్య పై దాడి చేసిన బజరంగ్ దళ్ గుండాలను తక్షణమే అరెస్టు చేయాలని డిమాండ్ చేశారు. బుధవారం ఒంగోలులో పిడియస్ యు, ఐయఫ్ టి యు, కేయన్‌పియస్ ఆధ్వర్యంలో ప్రొఫెసర్ చంగయ్య పై బజరంగ్ దళ్ గుండాలు దాడిని నిరసిస్తూ నిరసన కార్యక్రమం జరిగింది. ఈ సందర్భంగా పిడియస్‌యు రాష్ట్ర అధ్యక్షులు కామ్రేడ్ ఎల్ రాజశేఖర్ మాట్లాడుతూ అగ్రకుల ఫ్యాక్షనిజం కొనసాగుతున్న రాయలసీమ ప్రాంతంలో హిందూ ఫాసిస్ట్ శక్తులు విస్తరించి దళితులపై దాడులకు తెగబడుతున్నారని, అందులో భాగంగానే యస్‌వి యూనివర్సిటీలో ప్రొఫెసర్ చంగయ్య పై దాడి అని ఆవేదన వ్యక్తం చేశారు. కామ్రేడ్ ఆర్,మోహన్ మాట్లాడుతూ ఆంధ్రప్రదేశ్ లో విస్తరిస్తున్న మనువాద ఫాసిస్టు విస్తరణకు ఇది హెచ్చరిక అని అన్నారు. కూటమి ప్రభుత్వం హిందు ఫాసిస్ట్ సనాతన ధర్మాలను విస్తరణకు తోడ్పడుతుందని, ఉపముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ సనాతన ధర్మమే భారతీయ ధర్మమని ప్రచారం చేయడం అత్యంత దుర్మార్గమన్నారు. అందువలన దళిత, ప్రజాస్వామ్య ప్రజాసంఘాల కమ్యూనిస్టు విప్లవ శక్తులు ఐక్యంగా మనువాద హిందూ మతోన్మాద గుండాల దాడులను ప్రతిఘ టించాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో అరుణోదయ రాష్ట్ర అధ్యక్షుడు జాలన్న, పేరయ్య, రామ్మోహన్, హనుమంతరావు, హనుమంతరావు, చొప్పర శ్రీనివాస్, మహేశ్వరీ, తదితరులు పాల్గొన్నారు.




## రెవిన్యూ సమస్యల పరిష్కారానికి ప్రత్యేక సదస్సులు

**గ్రామాలలో ప్రజలు సద్వినియోగం చేసుకోవాలి**
**తహసీల్దార్ జనార్ధన్ పిలుపు**

(షణ్ముఖ వెలుగు, జరుగుమల్లి, డిసెంబర్ 4)

గ్రామీణ ప్రాంతాలలో రెవెన్యూ పరంగా ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యల పరిష్కారానికి రాష్ట్ర ప్రభుత్వం ఈ నెల 6 వ తేదీ నుంచి కొత్త సంవత్సరం జనవరి 8వ తేది వరకు ప్రత్యేక రెవెన్యూ సదస్సులు నిర్వహించడం జరుగుతుందని జరుగుమల్లి తహసీల్దార్ జనార్ధన్ తెలిపారు. బుధవారం ఆయన మీడియాతో మాట్లాడుతూ ప్రజలు ఎదుర్కొంటున్న రెవెన్యూ సమస్యల పరిష్కారానికి ఈ అవకాశాన్ని ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని ఆయన కోరారు. రాష్ట్ర ప్రభుత్వం నిర్దేశించిన ప్రకారం లాంఛనంగా ఈ నెల 6 తెది నుండి జరుగుమల్లి మండలంలో ప్రారంభిస్తున్నామని ఆయన అన్నారు. ప్రజలు గ్రామాలలో ఎదుర్కొంటున్న రెవెన్యూ సమస్యలను రెవెన్యూ సదస్సులో పరిష్కారాన్ని పొందవచ్చని తహసీల్దార్ ప్రజలను కోరారు. జిల్లా కలెక్టర్ ఆదేశాల మేరకు గ్రామ రెవెన్యూ సదస్సులలో స్థానిక ప్రభుత్వాల ప్రజా ప్రతినిధులు, సంబంధిత రెవెన్యూ అధికారులు సంబంధిత రెవెన్యూ రికార్డులతో సదస్సులలో పాల్గొంటారని సదస్సులలో రెవెన్యూ సమస్యల పరిష్కారానికి చర్యలు తీసుకుంటామని ఆయన వివరించారు. రెవిన్యూ సదస్సుల షెడ్యూల్ సిద్ధం చేయడం జరుగుతుందని ప్రజలు స్వయంగా ఎదుర్కొంటున్న రెవెన్యూ సమస్యలు భూ వివాదాలు, ఆర్‌వోఆర్ సమస్యలు, భూమి రీ సర్వే, వంటి ఇతర సమస్యల పరిష్కారానికి దరఖాస్తులు సిద్ధం చేసుకుని షెడ్యూల్ ప్రకారం రెవెన్యూ సదస్సులో పాల్గొని సమస్యల పరిష్కారం పొందాలని తహసీల్దార్ జనార్దన్ కోరారు.

## చెరుకుపల్లి వారి వివాహ వేడుకలో పాల్గొన్న ఇన్చార్జి దద్దాల



(షణ్ముఖ వెలుగు, కనిగిరి టౌన్, డిశంబర్ 4)

చంద్రశేఖరపురం మండలం మిట్టపాలెం నారాయణస్వామి ఆలయంలో ఆనికాలపల్లి గ్రామానికి చెందిన వైసిపి నాయకులు చెరుకుపల్లి రాధాకృష్ణారెడ్డి శ్రీమతి రత్తమ్మ ల కుమారుడు చెరుకుపల్లి హరికృష్ణ రెడ్డి వెడ్స్ శ్రావణిల వివాహ వేడుకలో కనిగిరి వైసీపీ ఇన్చార్జి దద్దాల నారాయణ యాదవ్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా నూతన వధువు ను ఆశీర్వదించి వధూవరులకు ఆశీర్వచనాలు, శుభాకాంక్షలు తెలియజేశారు.





# బంగ్లాదేశ్‌లో హిందువులను రక్షించాలి

## ఇస్కాన్ చిన్మయి కృష్ణదాస్‌ను విడుదల చేయాలి
## హిందూ సంఘాల ఐక్యవేదిక ఆధ్వర్యంలో భారీ నిరసన ర్యాలీ
## డీఆర్వో ఓబులేసుకి వినతి పత్రం సమర్పించిన ఐక్యవేదిక ప్రతినిధులు





(షణ్ముఖ వెలుగు, ఒంగోలు, డిశంబర్ 4)
బంగ్లాదేశ్ ప్రభుత్వం మతవిద్వేషాలను అణచివేయలేక కుంటి సాకులు చూపుతూ ప్రపంచానికి సేవాభావమును కృష్ణ తత్వాన్ని ప్రబోధిస్తున్నఇస్కాన్ సంస్థ బాధ్యులైన చిన్మయ కృష్ణ స్వామిని అరెస్ట్ చేసి చెరసాలలో వేయడం కిరాతక చర్యగా మైనారిటీ హిందువుల పట్ల అక్కడి ప్రభుత్వం చేస్తున్న చర్యలను ఖండిస్తున్నామని హిందూ సంఘాల ఐక్య వేదిక ప్రతినిధులు తెలిపారు. గత నాలుగు నెలలు పైగా బంగ్లాదేశ్ లోని హిందువులను క్రూరంగా హింసిస్తూ మహిళలను చెరబట్టి మానభంగాలు చేస్తూ, హిందువులందరూ బంగ్లాదేశ్ ను వీడి వెళ్ళమని అక్కడి మతమూకలు చేస్తున్న దాడులను ఇక చూస్తూ ఉండడం సాధ్యం కాదన్నారు. తగిన విధంగా హిందువులందరూ ఏకం కావాల్సిన అవసరం ఉందన్నారు. మోడీ నాయకత్వంలోని భారత ప్రభుత్వం దౌత్యపరంగా అక్కడి ప్రభుత్వం పై ఒత్తిడి తెచ్చి బంగ్లాదేశ్ హిందువులను కాపాడాల్సిన, రక్షించాల్సిన బాధ్యత చేపట్టాలని కోరుతూ హిందూ సంఘాల ఐక్య వేదిక ఆధ్వర్యంలో స్థానిక కేశవ స్వామి పేటలోని ప్రసన్న చెన్నకేశవ స్వామి దేవస్థానం వద్ద నుండి ప్రకాశం జిల్లా కలెక్టరేట్ ప్రకాశం భవనం వరకు నిరసన ర్యాలీ నిర్వహించారు. పెద్ద సంఖ్యలో పాల్గొన్న హిందూ సంఘాల ప్రతినిధులు ప్లకార్డులు పట్టుకొని హిందూ బంధువుల ఐక్యత వర్ధిల్లాలి. బంగ్లాదేశ్ హిందువులను రక్షించాలి, అక్రమంగా అరెస్టు చేసిన కృష్ణ స్వామిని వెంటనే విడుదల చేయాలి అంటూ నినాదాలు చేస్తూ మేలుకో హిందూ మేలుకో అంటూ హిందూ ఐక్యతా ర్యాలీ నిర్వహించారు. కలెక్టరేట్ వద్ద బైఠాయించి నినాదాలు చేశారు. బంగ్లాదేశ్ హిందువులను రక్షించాలని బంగ్లాదేశ్ హిందువులపై పెట్టిన అక్రమ అరెస్టులను తొలగించాలని తగువిధంగా వెంటనే చర్యలు చేపట్టాలని పలువురు హిందూ సంఘాల ప్రతినిధులు వినతి పత్రం సమర్పించారు. ప్రపంచానికి సనాతన ధర్మమే మూలాధారమని ప్రపంచానికి జ్ఞాన బోధ చేసిన కర్మభూమి ధన్యభూమి మన భారతదేశమేనని ఎక్కడ ఉన్నా మన భారతీయులను మనం సంరక్షించుకోవాల్సిన ఆవశ్యకత పై పలువురు ప్రసంగించారు. కార్యక్రమంలో విశ్వ హిందు పరిషత్ ప్రాంత సత్సంగ ప్రముఖ్ సోమ సుబ్బారావు, విశ్వహిందూ పరిషత్ జిల్లా అధ్యక్షులు మల్లికార్జున రావు, కార్యదర్శి ఇనమనమెల్లూరి సీతారామయ్య, జిల్లెల్లమూడి వేంకటేశ్వర్లు, పసుమర్తి వేంకటేశ్వర్లు, వెన్నెల సుబ్బారావు, తడికమళ్ళ హరిప్రసాద్, మధుకర్ జీ, రావినూతల రామ్ ప్రసాద్, మక్కపాటి వెంకటేశ్వర్లు, ఈమని బలరామ్, గడ్డం శ్రీనివాసులు, హిందూ చైతన్య వేదిక అప్పలరాజు, దగ్గుబాటి వెంక రెడ్డి, రాధా రమణ గుప్తా జంధ్యం, పివి శివారెడ్డి, మైనార్టీ మోర్చా రాష్ట్ర అధ్యక్షులు షైక్ బాజీ, బాపట్ల పార్లమెంట్ ఇన్చార్జిపి.వి కృష్ణా రెడ్డి, ఒంగోలు అసెంబ్లీ కన్వీనర్ యోగయ్య యాదవ్, బొద్దులూరి ఆంజనేయులు, పేముల మోజీ, దామోదర్, దేవ కుమారి, మద్దు అరవింద లక్ష్మి, టి సత్యవతి, బి విజయరావు, ఇతర హిందూ సంఘాల ప్రతినిధులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## మెగా ఫుడ్ పార్కుల పథకం పై
# పార్లమెంటులో మాగుంట ప్రశ్న



(షణ్ముఖ వెలుగు, ఒంగోలు, డిశంబర్ 4)
దేశంలో, ఆంధ్రప్రదేశ్‌లో ప్రతిపాదించిన మెగా ఫుడ్ పార్కులు, నిర్మాణం, వినియోగం, కేటాయించిన, వాడిన నిధులు, జరిగిన ఉత్పత్తులు, పార్కుల పెంపుదల గురించి ఒంగోలు పార్లమెంటు సభ్యులు మాగుంట శ్రీనివాసులురెడ్డి ప్రస్తుత పార్లమెంటు సమావేశాలలో ప్రశ్నించారు. ఆయన అడిగిన ప్రశ్నకు కేంద్ర ఆహార పదార్థాల తయారీ పరిశ్రమల శాఖ సహాయక మంత్రి రవ్‌నీత్ సింగ్ సమాధానమిస్తూ ఆధునిక ఆహార ప్రాసెసింగ్‌ను ప్రోత్సహించుట, వ్యవసాయ ఉత్పత్తులను మార్కెటుకు అనుసందానించుట, ఆహార వృధాను తగ్గించుట, గ్రామీణ ప్రాంతాలలో ఉపాధి అవకాశాల కల్పించడం మెగా ఫుడ్ పార్కుల పథకం ఉద్దేశ్యాలని, వీటి ఏర్పాటుకు రాష్ట్రాలకు మరియు ప్రైవేటు రంగ సంస్థలకు ఆర్థిక సహాయం కేంద్రం అందిస్తుందని తెలిపారు. ఈ సాహాయంతో శీతల గిడ్డంగులు, ప్రాసెస్ యూనిట్లు, గిడ్డంగులు, రవాణా సౌకర్యాలు, నాణ్యత సౌకర్యాలు, పాకింగ్ సౌకర్యాలు మొదలుగునవి ఏర్పాటు చేస్తారని తెలిపారు. దేశంలో మొత్తంలో 41 మెగా ఫుడ్ పార్కుల ఏర్పాటుకు కేంద్రం ఆమోదించిందని, 01-04-2021 నుండి ఈ పథకం నిలిపివేయబడిందని తెలిపారు. ఆంధ్రప్రదేశ్ రాష్ట్రానికి 3 మెగా ఫుడ్ పార్కులను ఆమోదించగా, అందులో రూ.49.92 కోట్లతో చిత్తూరు జిల్లాలో నిర్మించిన పార్కు 78 లక్షల టన్నుల సామర్థ్యంతో, రూ.44.53 కోట్లతో వెస్ట్ గోదావరి జిల్లాలో నిర్మించిన పార్కు 21 లక్షల టన్నుల సామర్థ్యంతో పనిచేయుచున్నాయని ,కృష్ణ జిల్లాలో రూ.37.69 కోట్లతో నిర్మించబడుచున్నదని కేంద్ర మంత్రి తెలిపారు.

# కందుకూరు నియోజకవర్గాన్ని ప్రకాశం జిల్లాలో కలపకుండా కాలయాపన చేస్తున్న ప్రభుత్వం

### డిసెంబర్ 23న కందుకూరు అంబేద్కర్ విగ్రహం వద్ద నిరసన కార్యక్రమం
### 139 బిసి జేఏసీ రాష్ట్ర చైర్మన్ మిరియం శ్రీనివాసులు



(షణ్ముఖ వెలుగు, ఉలవపాడు, డిసెంబర్ 4)
కందుకూరు నియోజకవర్గం ను ప్రకాశం జిల్లాలో కలపకుండా కాలయాపన చేస్తున్న దానికి నిరసనగా ఈనెల 23వ తేదీ నాడు కందుకూరులో డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ విగ్రహం దగ్గర నిరసన చేపడుతున్నట్లు 139 బీసీ కులాల జేఏసీ రాష్ట్ర చైర్మన్ మిరియం శ్రీనివాసులు ఒక ప్రకటనలో తెలిపారు తెలుగుదేశం పార్టీ అధికారంలోకి వచ్చిన 100 రోజులలో కందుకూరి నియోజకవర్గాన్ని ప్రకాశం జిల్లాలో కలుపుతానని ప్రస్తుత ముఖ్యమంత్రిఎన్నికల సభలో వాగ్దానం చేసి ఉన్నారు కానీ నేటికీ ఆ ప్రక్రియ మొదలు కాలేదు అందుకు నిరసనగా ఈనెల 23వ తేదీ నాడు ఉదయం 10 గంటలనుండి సాయంత్రం ఐదు గంటల వరకు మౌన దీక్ష నిర్వహిస్తానని తెలిపారు కావున నియోజకవర్గంలోని విద్యార్థి మేధావులు ప్రజలు కందుకూరి నియోజకవర్గం ప్రకాశం జిల్లాలో కలిపే వరకు పోరాటానికి సిద్ధం కావాలని ప్రజలకు విజ్ఞప్తి చేశారు మార్కాపురం జిల్లాగా ఏర్పాటు చేస్తూ కందుకూరు అద్దంకి నియోజకవర్గం ప్రకాశం జిల్లాలో కలిపే విధంగా అధికారంలోకి వస్తే వెంటనే అమలు చేస్తానన్న ముఖ్యమంత్రిఎందుకు కాలయాపన చేస్తున్నారని ప్రశ్నించారు. ముఖ్యంగా కందుకూరు నియోజకవర్గంలోని ప్రభుత్వ ఉద్యోగులందరూ నిరసన తెలిపే విధంగా కార్యచరణ రూపొందించుకోవాలని ఉద్యోగస్తులకు విజ్ఞప్తి చేశారు.

# ప్రతిష్టాత్మకంగా పేరెంట్ మీటింగ్ ఏర్పాట్లు

### తల్లిదండ్రులకు ఆహ్వాన పత్రికలు పంపిణీ చేసిన హెచ్ఎం భాస్కర్ నాయుడు



(షణ్ముఖ వెలుగు, కంభం, డిసెంబర్ 4)
మండలంలో మెగా పేరెంట్, టీచర్ సమావేశాలకు ఏర్పాట్లను ముమ్మరం చేశారు. ఎన్ఆర్ తురిమెళ్ల పాఠశాల విద్యార్థుల తల్లిదండ్రులకు బుధవారం ఆహ్వాన పత్రికలు పంపిణీ చేస్తూ, పాఠశాల ప్రధానోపాధ్యాయుడు భాస్కర్ నాయుడు పేరెంట్, టీచర్ మీటింగ్ ప్రాముఖ్యతను వివరించారు. ఈ నెల 7న నిర్వహించనున్న తల్లిదండ్రులు, ఉపాధ్యాయుల సమావేశానికి తల్లిదండ్రులు తప్పక హాజరుకావాలని, విద్యార్థులందరూ ఏకరూప దుస్తులు ధరించి రావాలని తెలిపారు. అదే రోజు పండుగ వాతావరణంలో పాఠశాల సమగ్ర స్వరూపాన్ని, విద్యార్థుల విశేష సామర్థ్యాలను ప్రదర్శించనున్నట్లు, విందుగా శుభతిథి భోజనాలను ఏర్పాటు చేయనున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయుడు భాస్కర్ నాయుడు, ఉపాధ్యాయుని పివిఎన్ కళ్యాణి, విద్యార్థుల తల్లిదండ్రులు పాల్గొన్నారు.

# బాంగ్లాదేశ్లో హిందువుల పై దాడికి నిరసన




(షణ్ముఖ వెలుగు, నెల్లూరు, డిసెంబర్ 4)
బాంగ్లాదేశ్లో హిందువుల పైన జరుగుతున్న దాడి హింసకాండ పై నిరసన తెలియజేస్తూ నేడు నెల్లూరు నగరంలోని వీఆర్సీ మైదానం నుండి హిందూ సంఘాల ఆధ్వర్యంలో నిరసన ర్యాలీ జరిగింది. నెల్లూరు నగరంలోని విఆర్సి మైదానం నుండి ప్రదర్శనగా బయలుదేరిన హిందూ సంఘాలు గాంధీ బొమ్మ క,నకమహాల్ ఏసీ సెంటర్ మీదుగా గాంధీ బొమ్మ వద్దకు చేరుకుంది.. ఈ సందర్భంగా సీనియర్ న్యాయవాది పల్నాటి రామదండు మాట్లాడుతూ బాంగ్లాదేశ్ లో నివసిస్తున్న హిందువులు అఘాయిత్యాలను ఖండించారు... ఇస్కాన్ సిటీ కార్యనిర్వాహకుడు రామకృష్ణ దాసు పై పెట్టిన అక్రమ కేసులను తక్షణం బంగ్లా ప్రభుత్వం ఉపసంహరించుకోవాలని ఆయన డిమాండ్ చేశారు. లలితా మహేశ్వర స్వామి పీఠాధిపతి మహేష్ స్వామి మాట్లాడుతూ ప్రపంచంలోనే అత్యంత పేరుగాంచిన ఇస్కాన్ సంస్థ కు చెందిన కృష్ణ దాస్ పట్ల బాంగ్లాదేశ్ ప్రభుత్వం వ్యవహరిస్తున్న తీరు మానవ హక్కులను హరిస్తోందని ఆయన విమర్శించారు. ఈ ప్రదర్శనలో హిందూ సంఘాల నేతలు భారతీయ జనతా పార్టీ రాష్ట్ర నాయకులు పి సురేంద్ర రెడ్డి, కర్నాటి ఆంజనేయరెడ్డి, నందికట్ల రాజేశ్వరమ్మ, విడతల రమేష్, తదితరులు పాల్గొన్నారు.



## శ్రీ యోగి నారేయణ మఠంను సందర్శించిన ఎంపీటీసీ డాక్టర్ ఆకుపాటి దంపతులు

### శేష వస్త్రంతో సన్మానించి తీర్థ ప్రసాదాల అందజేసిన నిర్వాహకులు



(షణ్ముఖ వెలుగు, పామూరు, డిసెంబర్ 4)
కర్ణాటక రాష్ట్రంలో ప్రసిద్ధిగాంచిన పుణ్యక్షేత్రం శ్రీ యోగి నారేయణ మఠం సందర్శించి ప్రత్యేక పూజలు నిర్వహించారు ప్రకాశం జిల్లా ఎంపీటీసీల సంఘం అధ్యక్షులు, టిడిపి నాయకులు డాక్టర్ ఆకుపాటి వెంకటేష్ దంపతులు. ఈ సందర్భంగా మఠం నిర్వాహకులు ఆకుపాటి దంపతులను ఘనంగా సన్మానించి, వేద ఆశీర్వచనం, తీర్థప్రసాదాలు, స్వామివారి జీవిత చరిత్ర పుస్తకాన్ని వారికి అందజేశారు. ఈ సందర్భంగా ఆకుపాటి మాట్లాడుతూ శ్రీ యోగి నారేయణ మఠం ను సందర్శించడం, పూజలు నిర్వహించడం, స్వామివారి జీవిత చరిత్రను అర్చకుల ద్వారా తెలుసుకోవడం మహద్భాగ్యాన్ని కలిగించిందని అన్నారు. స్వామివారి చల్లని దీవెనలు ఆశీర్వాదాలు అందరిపై ఉండాలని కోరుకున్నట్టు తెలిపారు.

## ఉలవపాడు సరయుస్ మల్టీ స్పెషాలిటీ హాస్పిటల్ మొదటి వార్షికోత్సవ కార్యక్రమం

### డాక్టర్ యు రాజేష్, డాక్టర్ సుస్మిత




(షణ్ముఖ వెలుగు, ఉలవపాడు, డిసెంబర్ 4)
మండల కేంద్రం ఉలవపాడులో ప్రజల ఆదరణ తో ముందుకు సాగుతూ నేటికీ మొదటి వార్షికోత్సవంపూర్తి చేసుకున్న సరయుస్ మల్టీ స్పెషాలిటీ హాస్పిటల్ డాక్టర్ ఉప్పిరెట్ల రాజేష్, డాక్టర్ సుస్మిత ఆధ్వర్యంలో బుధవారం కేక్ కటింగ్ చేసి మండల ప్రజలతో ఆనందాన్ని పంచుకున్నారు. వార్షికోత్సవ కార్యక్రమాన్ని ఉద్దేశించి డాక్టర్ రాజేష్ మాట్లాడుతూ మా వైద్యశాల నందు బుధవారం ఉచిత ఓపీలు చూడబడునని అలాగే ప్రతి ఆదివారం ఉచితంగా షుగర్ పరీక్షలు చేయబడునని అదేవిధంగా మండలంలోని చుట్టుపక్కల గ్రామాలలో నెలలో రెండు ప్రాంతాలలో ఉచిత వైద్య శిబిరం ఏర్పాటు చేసి ప్రజలకు వైద్య సేవలు అందించడంలో ముందు ఉంటానని డాక్టర్ రాజేష్ తెలియజేశారు. మా వైద్యశాలలో అన్ని రకాల వ్యాధులకు చికిత్స మరియు అత్యాధునిక వైద్యాన్ని అందిస్తూ ప్రజల ఆదరణతో ముందుకు సాగుతు 24/7 ప్రజలకు వైద్యం అందిస్తున్న సరయుస్ మల్టీ స్పెషాలిటీ హాస్పిటల్ ఈ కార్యక్రమానికి మండలంలోని ప్రముఖ డాక్టర్లు ఆర్ఎంపీలు ప్రజలు పాల్గొన్నారు.

## సిమెంట్ బల్లలు బహూకరణ ఎస్‌సివికె నిలయం, రీడింగ్ రూమ్

### వెల్ఫేర్ సొసైటీ సంస్థ తరపున అందజేత



(షణ్ముఖ వెలుగు, మార్కాపురం ఇన్‌ఛార్జి, డిసెంబర్ 4)
ఎస్‌సివికె నిలయం, రీడింగ్ రూమ్ వెల్ఫేర్ సొసైటీ సంస్థ తరపున సిమ్మెంట్ బల్లలు బస్టాండ్ ఆవరణంలో నాలుగు బల్లలు దోర్నాల బస్టాండ్‌లో మూడు సిమ్మెంట్ బల్లలు అందించారు. ఈ కార్యక్రమానికి సెక్రటరీ గుంటక సుబ్బారెడ్డి, అధ్యక్షులు డాక్టర్ బాల సుబ్బారావు, ఉపాధ్యక్షులు శాసనాల వీరబ్రహ్మం, కోశాధికారి ప్రగాల్లపాటి మల్లికార్జునరావు, జాయింట్ సెక్రటరీ మసాని మోహన్‌రెడ్డి, గుంటక వెంకటరెడ్డి, ఆర్‌కెజి నారసింహం, వెన్న వెంకటరెడ్డి, మద్దాల లక్ష్మి, వెంకట నాగ కృష్ణరావు, యక్కలి రమేష్, పఠాన్ హుస్సేన్ ఖాన్, మొగుళ్లరి మల్లికార్జునరావు, రెడ్డి సంఘం అధ్యక్షులు గుంటక సుబ్బారెడ్డి, సూరే వెంకటేశ్వర్లు, రామదుగు శ్రీనివాసమూర్తి, ఆర్టీసి డిఎం, తదితరులు పాల్గొన్నారు.

# అక్రమంగా రేషన్ తరలిస్తున్న లారీ స్వాధీనం

(షణ్ముఖ వెలుగు, నెల్లూరు, డిసెంబర్ 4)

కావలిమండలం సర్వాయిపాలెం క్రాస్ రోడ్డు వద్ద అక్రమంగా తరలిస్తున్న ఓ లారీని ఇన్ఫర్మేషన్ రావడంతోరేషన్ బియ్యాన్ని కావలి తాసిల్దార్ శ్రావణ్ కుమార్ కు ఇన్ఫర్మేషన్ రావడంతో ఆయన ఆకస్మికంగా తనిఖీ చేశారు సదర తనిఖీలు 120 బస్తాలు రేషన్ బియ్యం ఉన్నట్లు ఆయన గుర్తించారు. సదరు రేషన్ బియ్యాన్ని అక్కడ అక్కడికే ఆయన స్వాధీనం చేసుకొని గోడౌన్ డ్యూటీకి సమాచారం అందించగా సదరు లారీ తోలుతున్న బియ్యాన్ని సీజ్ చేయడం జరిగింది. దీనిపై డీలర్ విజయలక్ష్మి పై తహసీల్దారు పోలీస్ స్టేషన్లో ఫిర్యాదు చేశారు. కేసు విచారణలో ఉంది.

# శిశువును విక్రయించడం పై తక్షణమే నివేదిక అందజేయాలి

## రాష్ట్ర బాలల హక్కుల పరిరక్షణ కమిషన్ సభ్యులు బత్తుల పద్మావతి

(షణ్ముఖ వెలుగు, ఒంగోలు, డిశంబర్ 4)

తక్షణమే నివేదికను అందజేయాలని ఆదేశించిన ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర బాలల హక్కుల పరిరక్షణ కమిషన్ సభ్యులు బత్తుల పద్మావతి చీమకుర్తి మండలంకు చెందిన దంపతులు శిశువును విక్రయించడం రిమ్స్ కేంద్రంగా చేసుకుని గతంలో కూడా ఇటువంటి సంఘటనలు జరగడం దురదృష్టకరం, చాలా బాధాకరమన్నారు. ఇటువంటి సంఘటనలు జరగకుండా చిన్నారుల సంరక్షణ కు పటిష్ట మైన భద్రత చర్యలు తీసుకుంటామని, ఈ కేసు ను సుమోటో గా తీసుకుని విచారణ చేస్తున్నట్లు తెలిపారు. ఈ సంఘటన పై వైద్య ఆరోగ్య శాఖ, మహిళా అభివృద్ధి శిశు సంక్షేమ శాఖ, పోలీస్ శాఖ, సమగ్ర దర్యాప్తు జరిపి నివేదికను తక్షణమే నివేదికను బాలల హక్కుల పరిరక్షణ కమిషన్‌కు సమర్పించాలని బత్తుల పద్మావతి ఆదేశించారు.

# 6న అంబేడ్కర్ వర్ధంతి

(షణ్ముఖ వెలుగు, ఒంగోలు, డిసెంబర్ 4)

డాక్టర్ బి ఆర్ అంబేద్కర్ 68వ వర్ధంతి సందర్భంగా సాంఘిక సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో ఈ నెల 6వ తేదీన జిల్లా కలెక్టర్ వారిచే పుష్ప మాలంకరణ కార్యక్రమం ఉదయం 10 గంటలకు ఒంగోలులోని హెచ్‌సిఎం కళాశాల ఎదురుగా గల డాక్టర్ బిఆర్ అంబేద్కర్ విగ్రహానికి, డాక్టర్ బిఆర్ అంబేద్కర్ భవనానికి పోవు దారిలో ఉన్న డాక్టర్ బిఆర్ అంబేద్కర్ కాంస్య విగ్రహానికి పుష్పాలంకరణ కార్యక్రమం నిర్వహించబడుతుందని సాంఘీక సంక్షేమ శాఖ ఉప సంచాలకులు యస్ లక్ష్మా నాయక్ ప్రకటనలో తెలిపారు. జిల్లాలోని అందరు జిల్లా అధికారులు, దళిత నాయకులు, ప్రజలు, మీడియా మిత్రులు ఈ నెల 6వ తేదీన జరిగే డాక్టర్ బిఆర్ అంబేద్కర్ వర్ధంతి కార్యక్రమానికి హాజరై నివాళులర్పించాలని కోరారు.

# ప్రమాదవశాత్తు విద్యుత్ షాక్‌తో యువకుడు మృతి



(షణ్ముఖ వెలుగు, కంభం, డిసెంబర్ 4)

కంభం పట్టణంలో ఓ శుభకార్యంకు సప్లయర్ లైటింగ్ వేస్తుండగా విద్యుత్ షాక్ కు గురై కంభం మండలం చిన్న కంభం గ్రామానికి చెందిన కమల్ రాజ్ (20) అనే యువకుడు మృతి చెందాడు. ముందుగా విద్యుత్ షాక్ కు గురైన కమల్ రాజ్ ను హుటాహుటిన స్నేహితులు కంభం ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. వైద్య పరీక్షలు అందించిన వైద్యులు అప్పటికే మృతి చెందాడని నిర్ధారించారు. కమల్ రాజ్ వాళ్ళ తండ్రి గత ఏడు సంవత్సరాల నుండి పక్షవాతంతో మంచాన పడ్డాడని ఇంటికి దిక్కు ఇతనే అవడంతో కుటుంబ సభ్యులు బోరున విలపించారు. ఒకవైపు డిగ్రీ చదువుకుంటేనే మరోవైపు కుటుంబం కోసం కూలి పనులకు వెళ్తుంటాడని కుటుంబ సభ్యులు తెలిపారు. సమాచారం అందుకున్న పోలీసులు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేపట్టారు.

# మత్స్యకారుల సంక్షేమానికి తీసుకుంటున్న చర్యలు ఏమిటి?

## పార్లమెంటు సమావేశాల్లో చర్చించిన నెల్లూరు ఎంపీ వేమిరెడ్డి ప్రభాకర్‌రెడ్డి



(షణ్ముఖ వెలుగు, నెల్లూరు, డిసెంబర్ 4)

దేశంలో ముఖ్యంగా ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో మత్స్యకారుల సంక్షేమానికి కేంద్రం ఎలాంటి చర్యలు తీసుకోవడంలో వివరించాలని నెల్లూరు పార్లమెంటు సభ్యుడు వేమిరెడ్డి ప్రభాకర్ రెడ్డి బుధవారం లోకసభ ప్రశ్నించారు. లోకసభలో మత్స్యకారులకు సంబంధించి ఆయన పలు ప్రశ్నలు లేవనెత్తారు. ఆంధ్రప్రదేశ్లో మత్స్యకారుల నైపుణ్య అభివృద్ధికి కేంద్ర ప్రభుత్వం ఏమైనా చర్యలు తీసుకుంటున్నామని ఆయన ప్రశ్నించారు.

# రోడ్డు సేఫ్టీ, ట్రాఫిక్ నియమాల పై యువకులకు అవగాహన

## జిల్లా ఎస్పీ ఏ ఆర్ దామోదర్








(షణ్ముఖ వెలుగు, ఒంగోలు, డిశంబర్ 4)

రోడ్డు ప్రయాణాల్లో భద్రతా నియమాలు పాటించడం మీకు సురక్షితం... మీపై ఆధారపడ్డ కుటుంబానికి ఎంతో క్షేమకరమని జిల్లా ఎస్పీ అన్నారు. బాధ్యతా రాహిత్యంగా వాహనాలు నడుపుతూ ప్రాణాల మీదుకు తెచ్చుకోవద్దని హితవుపలికారు. ట్రాఫిక్ నియమ నిబంధనలు అతిక్రమిస్తే చట్టపరమైన చర్యలు తప్పవని హెచ్చరించారు. రోడ్డు ప్రమాదాల నివారణే లక్ష్యంగా ఒంగోలు నగరంలోని మైనర్ డ్రైవింగ్, ఓవర్ స్పీడ్, ర్యాష్, రాంగ్ సైడ్ డ్రైవింగ్, త్రిబుల్ రైడింగ్, డ్రైవింగ్ లైసెన్స్, సరైన నెంబర్ ప్లేట్స్ డాక్యూమెంట్స్ లేని మరియు మాడిఫైడ్ సైలెన్సర్లు ఉన్న బైక్ లపై ప్రయాణిస్తూ పట్టుబడ్డ యువకులకు బుధవారం జిల్లా పోలీస్ కార్యాలయంలో జిల్లా ఎస్పీ కౌన్సిలింగ్ నిర్వహించి, ట్రాఫిక్ రూల్స్ మరియు రోడ్ సేఫ్టీ నియమాలపై అవగాహన కల్పించారు. జిల్లాలో తరచూ ఎక్కడో ఓ చోట రోడ్డు ప్రమాదాలు చోటు చేసుకుని వాహనదారులు గాయాల బారిన, మరికొందరు మృత్యువాత పడుతున్నారని, వారిలో యువకులు, మైనర్లే ఉన్నారని తెలియజేసారు. ట్రాఫిక్ నియమాలపై సరైన అవగాహన లేకుండా డ్రైవింగ్ చేయడం కలిగే అనర్ధాల, మైనర్ డ్రైవింగ్, డ్రంకెన్ డ్రైవ్, ఓవర్ స్పీడింగ్, లైసెన్స్, ఇన్సూరెన్స్ ఇతర కాగితాలు లేకుండా వాహనాలు నడిపేతే కలిగే ఇబ్బందులు, ప్రమాదాలు జరిగి ఆ ప్రమాదాల్లో గాయపడి, మృతి చెందిన వారి కుటుంబాలు ప్రస్తుతం ఎలాంటి పరిస్థితులను ఎదుర్కొంటున్నాయో యువకులకు క్లుప్తంగా వివరించారు. సురక్షిత ప్రయాణం కోసం తీసుకోవాల్సిన జాగ్రత్తలు, సంకేతాలు, వాహనం ఎలా నడపాలి, స్పీడ్ లిమిట్, హెల్మెట్ వాడకం, డ్రైవింగ్‌కు సంబంధించిన అన్ని అంశాలను అర్ధమయ్యేలా అవగాహన కల్పించారు. డ్రైవింగ్ లైసెన్స్, హెల్మెట్ లేకుండా నిర్లక్ష్యంగా వాహనాలు నడపరాదని, బైక్ లకు అధిక శబ్దం వచ్చే మాడిఫైడ్ సైలెన్సర్లతో ప్రజలకు, తోటి వాహనదారులకు అసౌకర్యం కలిగిస్తూ ధ్వని కాలుష్యానికి కారణమవయ్యేలా ప్రయాణిస్తే ఉపేక్షించమన్నారు. బాధ్యతా రాహిత్యంతో వాహనాలు నడుపుతూ ప్రాణాల మీదుకు తెచ్చుకోవద్దని సూచించారు. నియమ నిబంధనలను అతిక్రమిస్తే చట్టపరంగా చర్యలు తీసుకుంటామని, అవసరమైతే కేసులు సైతం నమోదు చేస్తామని హెచ్చరించారు. అంతేగాక యువకులకు ఓటీపీ, కొరియర్స్, ఫేక్ లోన్ యాప్స్, కేవైసీ పెండింగ్, ఫేక్ లింక్స్, ఆన్లైన్ యాప్స్, డిజిటల్ అరెస్ట్ మొదలైన సైబర్ నేరాలపై అవగాహన కల్పించారు. ఒకవేళ సైబర్ క్రైమ్ లో బాధితులయితే వెంటనే టోల్ ఫ్రీ నెంబర్ 1930 లేదా పోలీసులకు పిర్యాదు చెయ్యాలన్నారు. అలాగే వారి బంధువులు, స్నేహితులకు సైబర్ మోసాల గురించి తెలియజేయాలన్నారు. విద్యార్థులు, యువత మందు, మాదకద్రవ్యాలు వారి దరి చేరనీయరాదని, చెడు అలవాట్లకు దూరంగా ఉండి సన్మార్గంలో నడవాలని, ఆరోగ్యవంతమైన జీవనాన్ని అలవాటు చేసుకోని చక్కగా చదువుకోవాలని, వారికీ నచ్చిన రంగంలో రాణిస్తూ బంగారు జీవితాన్ని నిర్మించుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ఒంగోలు ట్రాఫిక్ సీఐ పాండురంగారావు, ఆర్ ఎస్ఐలు అస్లామ్, మాల్యాద్రి, సిబ్బంది పాల్గొన్నారు.

# గంజాయి ఆల్కహోల్, సైబర్ నేరాల పై అవగాహన





(షణ్ముఖ వెలుగు, కంభం, డిసెంబర్ 4)

ప్రకాశం జిల్లాఎస్పీ దామోదర్ ఆదేశాల మేరకు కంభం మండలం జంగంగుంట్ల ప్రభుత్వ ఉన్నత పాఠశాల విద్యార్థినీ, విద్యార్థులకు సైబర్ నేరాలు, ఆల్కహోల్, గంజాయి, బాల్యవివాహాల పై కంభం పోలీసులు అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా ఎస్ఐ నరసింహారావు మాట్లాడుతూ ఈ మధ్యకాలంలో సైబర్ నేరాలు ఎక్కువ అవుతున్నాయని, ఈజీ మనీ పేరిట విద్యార్థులకు డబ్బు ఆశచూపించి అనేక రకాలుగా మోసం చేస్తున్నారన్నారు. ఇలాంటి సైబర్ నేరాల పై అందరూ అప్రమత్తంగా ఉండాలని సైబర్ నేరగాళ్ల చేతిలో మోసపోవద్దన్నారు. అందరూ చక్కగా చదువుకొని మీ తల్లిదండ్రులకు మంచి పేరు తీసుకునిరావాలన్నారు. అలాగే బాల్య వివాహాలు చట్టరీత్యా నేరమని, విద్యార్థినులు ఆకతాయిల పట్ల అప్రమత్తంగా ఉండాలని, మీ పట్ల ఎవరైనా అసభ్యకరంగా ప్రవర్తిస్తే వెంటనే పోలీసువారికి తెలియజేయాలన్నారు. మీరు ఎవరికీ భయపడాల్సిన అవసరం లేదని, మాదకద్రవ్యాలకు అలవాటు పడి మీ బంగారు భవిష్యత్తును పాడు చేసుకోవద్దని విద్యార్థినీ విద్యార్థులకు అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో కళాశాల ఉపాధ్యాయులు, విద్యార్థినీ, విద్యార్థులు, పోలీసు సిబ్బంది పాల్గొన్నారు.

# కరేడు1 సచివాలయం ఆకస్మిక తనిఖీ

## పలు రికార్డులు పరిశీలన

## జిల్లా టాస్క్ ఫోర్స్ టీం డిపిఓ రమేష్, డిపిఏ షైనీ

(షణ్ముఖ వెలుగు, ఉలవపాడు, డిసెంబర్ 4)

ఉలవపాడు మండలం కరేడు ప్రాథమిక ఆరోగ్య కేంద్ర పరిధిలోని కరేడు వన్ సచివాలయంలో బుధవారం జిల్లా టాస్క్ ఫోర్స్ టీం వారు డిపిఓ, రమేష్, డి పి ఏ,షైనీ రికార్డులను పరిశీలించడం జరిగింది. వీటిలో ముఖ్యంగా గర్భవతుల నమోదు హై రిస్క్ గర్భవతులు వాళ్లకి ప్రభుత్వం తరఫున అందుతున్న సేవలు వీటన్నింటిని పుస్తకాలలో సరిగ్గా నమోదు చేస్తున్నారా లేదా అని పరిశీలించారు. అన్ని గర్భవతులకు అభ ఐడీలు లింక్ చేయవలెనని సూచించడం జరిగింది. ప్రజారోగ్యం పట్ల దృష్టి ఉండాలని సూచించడం జరిగింది. ఈ కార్యక్రమంలో కరేడు వైద్యాధికారి డాక్టర్ కె శ్రీనివాసరావు, పీహెచ్ఎన్ సీతారాములు, ఆరోగ్య కార్యకర్తలు గాయత్రి, పద్మ పాల్గొన్నారు.





# కోలాహలంగా మంత్రి డాక్టర్ డోలా శ్రీ బాల వీరాంజనేయస్వామి జన్మదిన వేడుకలు

(షణ్ముఖ వెలుగు, ఒంగోలు, డిసెంబర్ 4)

రాష్ట్ర సాంఘిక సంక్షేమ శాఖ మంత్రి డాక్టర్ డోలా శ్రీ బాల వీరాంజనేయ స్వామి జన్మదిన వేడుకలు కోలాహలంగా జరిగాయి. బుధవారం సాయంత్రం ఒంగోలు తూర్పు నాయుడుపాలెంలోని తన నివాసంలో కార్యకర్తలు, నాయకులు మధ్య మంత్రి తన పుట్టిన రోజు వేడుకలు జరుపుకున్నారు. ఈ సందర్భంగా కార్యకర్తలు తెచ్చిన భారీ కేక్‌ని కట్ చేశారు. అనంతరం భారీ గజమాలలు, శాలువాలతో మంత్రిని సత్కరించిన కార్యకర్తలు, నేతలు, పలువురు అధికారులు పుష్పగుచ్చాలు అందజేసి శుభాకాంక్షలు తెలిపారు. మంత్రికి శుభాకాంక్షలు తెలిపేందుకు నాయకులు కార్యకర్తలు పెద్ద ఎత్తున పోటెత్తడంతో మంత్రి నివాసం వద్ద సందడి వాతావరణం నెలకొంది.





# తలమల్ల, ఆముదాలపల్లిలో పొలం పిలుస్తోంది

(షణ్ముఖ వెలుగు, పొదిలి, డిశంబర్ 4)

మండలంలోని తలమల్ల ,ఆముదాలపల్లి రైతు సేవా కేంద్రాలలో పొలం పిలుస్తుంది కార్యక్రమం బుధవారం ఏఓ షేక్ జైనులాబ్దిన్ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ముందుగా వరి పంటని దర్శి వ్యవసాయ సంచాలకులు ఏ బాలాజీనాయక్ ఏఓతో కలిసి పరిశీలించారు. ఈ పంటలో ఉల్లికోడు పురుగుని గమనించారు. ఈ పురుగు నారుమడి దశ నుండి పిలక దశ వరకు నష్టపరుస్తుంది, అంకురం ఉల్లికాడ వలె పొడగాటి గొట్టం లాగా మారి బయటికి వస్తుంది కంకి వెయ్యదు ఉల్లికోడు చివరి ఉన్న ఆకునకు ఉంటుంది పురువు ఆశించిన పిలకలు ఎండిపోతాయి. ఈ పురుగు నివారణకు నాటిన 10 నుంచి 15 రోజులకు పిలక దశలో ఎకరాకు కార్బోఫ్యూరాన్ 3జీ10 కిలోల గుళికలు లేదా పో రేట్ 10 జీగుళికలు 5 కిలోలు లేదా పిప్రోనిల్ గుళికలు 5 కిలోలు లేదా ఫిప్రోనిల్ 2 ఎంఎల్లేదా ఫ్లూబెండియామైడ్ 0.25 గ్రాములీటర్ నీటికి కలిపి పిచికారి చేసుకోవాలి అని తెలిపారు. ఈ కార్యక్రమంలో దర్శి వ్యవసాయ సంచాలకులు ఏ బాలాజీ నాయక్, మండల వ్యవసాయాధికారి షేక్ జైనులాబ్దిన్, రైతు సేవా కేంద్రాల సిబ్బంది, ఆయా గ్రామ రైతులు పాల్గొన్నారు.





# అంగరంగ వైభవంగా జెసి మాల్ ప్రారంభోత్సవం

## నెల్లూరులో రెండో బ్రాంచ్ ప్రారంభం







(షణ్ముఖ వెలుగు, నెల్లూరు, డిసెంబర్ 4)

నెల్లూరు నగరంలోని విఆర్సి సెంటర్ సమీపంలో అంగరంగ వైభవంగా జెసి షాపింగ్ మాల్ సినీ తార ప్రియాంక మోహన్ చేతుల మీదుగా మహానగరాలకు దీటుగా నెల్లూరు నగరంలో రెండవ బ్రాంచ్‌ని ప్రారంభించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా సినీ తార ప్రియాంక మోహన్, రూరల్ ఎమ్మెల్యే కోటంరెడ్డి శ్రీధర్‌రెడ్డి, వేమిరెడ్డి ప్రశాంతిరెడ్డి, రూప కుమార్ యాదవ్, కోడూరు కమలాకర్‌రెడ్డి, తదితరులు హాజరయ్యారు. మహా నగరాలకు పరిమితంగా ఉన్నఇటువంటి షాపింగ్ మాల్ నెల్లూరులో ఏర్పాటు చేయడం నెల్లూరు ప్రజలందరికీ కూడా శుభదాయకమని కావున నెల్లూరు ప్రజల తమ షాపింగ్ మాల్ సేవలను సద్వినియోగం చేసుకోవాల్సిందిగా కార్యనిర్వాహకులు తెలిపారు. కార్యక్రమంలో భాగంగా నెల్లూరు రూరల్ ఎమ్మెల్యే కోటంరెడ్డి శ్రీధర్‌రెడ్డి మాట్లాడుతూ బుధవారం నెల్లూరు మహానగరంలోని డిర్ ఉత్తం హెూటల్ ఎదురుగా జేసీ మాల్ షాపింగ్ మాల్ నూతనంగా ప్రారంభమైనది జేసీ మాల్ అనేది రెండు రాష్ట్రాలలో చాలా పేరు ప్రఖ్యాతలు సాధించిన బ్రాండ్. ఈ షాపింగ్ మాల్ మన నెల్లూరులో రెండవ బ్రాంచ్‌గా ప్రారంభం అవడం తనకు ఎంతో సంతోషంగా ఉంది. యజమానులకు ఎల్లప్పుడు ఆ దేవుడు ఆశీస్సులు ఉండాలని కోరుకుంటున్నాను అని అన్నారు. ఈ కార్యక్రమంలో భాగంగా వేమిరెడ్డి ప్రశాంత్ రెడ్డి మాట్లాడుతూ ఈ జె సి మల్ అనేది హైదరాబాదులో చాలా బ్రాంచ్‌లు ఉన్నాయి. బ్రాంచ్లు అన్నిటికీ మంచి పేరు ఉన్నది మీరు ఎల్లప్పుడూ మంచి మంచి డ్రెస్ కలెక్షన్స్ ప్రజలకు అందుబాటు ధరల్లో తీసుకువస్తారని వీరికి మంచి పేరు ఉన్నది. మా నెల్లూరు వారికి కూడా మంచి డ్రెస్ కలెక్షన్స్ ఇస్తారని భావిస్తున్నాను. యజమానులకు నా కృతజ్ఞతలు అని అన్నారు. సినీ తార ప్రియాంక మోహన్ మాట్లాడుతూజెసి మా నెల్లూరులో రెండవ బ్రాంచ్‌గా ఘనంగా ప్రారంభమవుతుంది. దీని మూడవ బ్రాంచ్ 8వ తేదీన కాకినాడలో ప్రారంభం కానుందని, జేసీ మాల్ గొప్పతనం ఏంటంటే ప్రజలకు అనుకూలంగా ధరలు, సరికొత్త డ్రెస్ కలెక్షన్స్ ఎల్లప్పుడూ వీరి దగ్గర ఉంటాయి అందరూ జెసి మాల్ ని విజిట్ చేసి ఇక్కడున్న కొత్త డ్రెస్ కలెక్షన్స్ అన్ని ట్రై చేయండి అని తెలిపారు.







# మనువాదానికి అంబేద్కర్ వాదానికే యుద్ధం

### భారత మాల సంఘాల రాష్ట్ర జేఏసీ చైర్మన్ ఉప్పులేటి దేవి ప్రసాద్

### మాలల ఆత్మీయ సదస్సుకుభారీగా హాజరైన మాలలు



(షణ్ముఖ వెలుగు, ఒంగోలు, డిసంబర్ 15)

ప్రస్తుతం దేశంలో మనువాదానికి అంబేద్కర్ వాదానికి యుద్ధం జరుగుతుందని దీనిలో భాగంగానే ఎస్సీ వర్గీకరణ అని అఖిలభారత మాల సంఘాల రాష్ట్ర జేఏసీ చైర్మన్ ఉప్పులేటి దేవి ప్రసాద్ అన్నారు. మాల వారి ఆత్మీయ కలయిక కార్యక్రమంలో ప్రముఖ గాయకుడు రెంజర్ల రాజేష్ పాల్గొని మాట్లాడారు. అంబేద్కర్ భవనంలో జై భీమ్ నాగేశ్వరరావు ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమానికి సభాధ్యక్షులుగా జై భీమ్ ఫౌండేషన్ సాలె కృపారావు అధ్యక్షత వహించారు. మీడియాతో ఉప్పులేటి దేవి ప్రసాద్ మాట్లాడుతూ దేశంలో 28 రాష్ట్రాల్లో వర్గీకరణ ను వ్యతిరేకిస్తున్నారని, కేవలం తెలుగు రాష్ట్రాల్లోనే వర్గీకరణ అంశం ప్రధానంగా పైకొచ్చిందని అన్నారు. మాదిగ సోదరులు వర్గీకరణ వల్ల జరిగే నష్టాన్ని గుర్తించడం లేదని దీనివల్ల భవిష్యత్తులో క్రిమిలేయర్ భూతం పొంచి ఉందని అన్నారు. ఉమ్మడి ఆస్తి అయిన రిజర్వేషన్ను ఎవరు పంచుకునేది లేదని అది అందరికీ సమానంగా దక్కుతుందని అన్నారు.దళితులను చీల్చే కుట్రలో భాగంగానే మనువాదులు చేస్తున్నప్రయత్నం వర్గీకరణ అన్నారు. డిసెంబర్ 15వ తేదీన గుంటూరు జిల్లా నల్లపాడులో జరిగే మాలల సింహగర్జనకు తరలిరావాలని పిలుపునిచ్చారు. మాల సంఘాల నాయకులు పాలేటి కోటేశ్వరరావు, నూకతోటి బాబురావు, పంతజాని రమేష్, అంబటి కొండలరావు, కట్టా సుచరిత, ధర్నాసి పెద్దన్న, దాసరి కోటేశ్వరరావు, నత్తల శీను, స్వర్ణ శ్రీహరి, తదితరులు పాల్గొన్నారు. పెద్ద ఎత్తున మాల సోదరులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో జడ్పిటీసీలు గుంటక తిరుపతిరెడ్డి, మడతల కస్తూరిరెడ్డి, మేకల శ్రీనివాసులు యాదవ్, ఓకే రెడ్డి, మాజీ పీడీసీసీ బ్యాంకు చైర్మన్ వై ఎమ్ ప్రసాద్‌రెడ్డి, జిల్లా పార్టీ సీనియర్ నాయకులు ఒమేగా రామిరెడ్డి, ఎస్సీ సెల్ నాయకులు కటికల వెంకటరత్నం, సిఎస్‌పురం మండల పార్టీ అధ్యక్షులు భువనగిరి వెంకటయ్య, సిఎస్‌రం మండలం సీనియర్ నాయకులు దుగ్గిరెడ్డి జయరెడ్డి, సర్పంచి నారాయణరెడ్డి, పామూరు మండలం సీనియర్ నాయకులు గట్ల విజయభాస్కర్ రెడ్డి, వెలిగండ్ల మండలం సీనియర్ నాయకులు పల్నాటి భాస్కర్ రెడ్డి, వాకమల్ల రాజశేఖర్ రెడ్డి, పామూరు సీనియర్ నాయకులు గోవిందయ్య, సిఎస్‌పురం మండలం సీనియర్ నాయకులు బైరెడ్డి తిరుపతిరెడ్డి, సుధాకర్‌రెడ్డి, రామిరెడ్డి, తదితరులు పాల్గొన్నారు.



# ప్రకృతి వ్యవసాయం రైతుకు లాభదాయకం

(షణ్ముఖ వెలుగు, టంగుటూరు, డిశంబర్ 4)



ఆంధ్రప్రదేశ్ కమ్యూనిటీ నేచురల్ ఫామింగ్ వారి ఆధ్వర్యంలో టంగుటూరు మండలం మర్లపాడు గ్రామంలో బుధవారం ప్రకృతి వ్యవసాయంలో భాగంగా ఏ పంటకైనా పోత, పిందె, దశలో బాగా పూత రావడానికి వచ్చిన పోతే నిలబడడానికి మంచి ఎనర్జీ డ్రింక్ లా పనిచేసే పంచగవ్య తయారు చేయడం జరిగింది. పంచగవ్య తయారు చేయడానికి కావలసిన పదార్థాలు. దేశీ ఆవు మూత్రం 3 లీటర్లు దేశీ ఆవు పేడ మూడు కేజీలు దేశీ ఆవు పాలు రెండు లీటర్లు దేశీ ఆవు పెరుగు రెండు లీటర్లు దేశీ ఆవు నెయ్యి అర కేజీ కొబ్బరి నీళ్లు మూడు లీటర్లు కళ్ళు మూడు లీటర్లు బూడిద గుమ్మడికాయ గుజ్జు కేజీ బాగా పండిన అరటి పండ్లు డజను కేజీ బెల్లం ఈ మిశ్రమలు అన్ని ఒక కుండలో వేసి ఉదయం సాయంత్రం సవ్య దిశలో కలుపుతూ ఉండాలి. 21 రోజుకు తయారు అవుతుంది ప్రకృతి వ్యవసాయ యూనిట్ ఇన్చార్జి విజయలక్ష్మి మాట్లాడుతూ ఇది పంటల పైన ఉపయోగించడం వల్ల పంటలో నాణ్యత అధిక దిగుబడి సాధించవచ్చు అని తెలిపారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న వారు ప్రకృతి వ్యవసాయ సిబ్బంది హరిత, సుజాత, మరియమ్మ, జోష్ణ, త్రివేణి పాల్గొన్నారు.

# పాఠశాలను తనిఖీ చేసిన ఎమ్మెల్యే తాటిపర్తి చంద్రశేఖర్







(షణ్ముఖ వెలుగు, పుల్లలచెరువు, డిశంబర్ 4)

మండలంలోని నాయుడిపాలెం ఎస్సి కాలనీ ప్రభుత్వ పాఠశాలలో యర్రగొండపాలెం ఎమ్మెల్యే తాటిపర్తి చంద్రశేఖర్ బుధవారం ఆకస్మికంగా తనిఖీలు నిర్వహించారు. పాఠశాలలోని పరిసర ప్రాంతం, రికార్డులను పరిశీలించారు. పాఠశాలలలో పరిసర ప్రాంతము ఎప్పుడు పరిశుభ్రంగా ఉంచుకోవాలని సూచించారు. పాఠశాలలో తయారు చేసిన మధ్యాహ్నం భోజనం పరిశీలించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ, మెనూ ప్రకారం ప్రతి విద్యార్థికి నాణ్యమైన భోజనం అందించాలని, దీంట్లో రాజీ పడేందుకు వీలు లేదన్నారు. నిబంధనలను ఉల్లంఘిస్తే కఠిన చర్యలు తప్పవని హెచ్చరించారు. చాలా పాఠశాలల్లో విద్యార్థులకు పౌష్టికాహారం అందించడం లేదనే ఫిర్యాదులు వస్తున్నాయన్నారు. నిబంధనల ప్రకారం మెనూను పాటిస్తూ విద్యార్థులకు సక్రమంగా భోజనం అందించాలని సూచించారు. పాఠశాలలో విద్యా ప్రమాణాలు పాటించాలని, నాణ్యతతో కూడిన గుణాత్మక విద్యను అందించేందుకు ఉపాధ్యాయులు కృషి చేయాలని సూచించారు. పాఠశాలల్లో టీవీ ఎందుకు నిరుపయోగంగా ఉన్నదో అడిగి తెలుసుకున్నారు. ఎమ్మెల్యేతో పాటు సర్పంచ్ కోటిరెడ్డి, గాలిరెడ్డి, ఉమామహేశ్వరరెడ్డి, దోమకాల వెంకటేశ్వర్లు, రోశిరెడ్డి, వైసిపి నాయకుల అన్నారు.

On behalf of PRINTER, PUBLISHER OWNED BY OBULASETTY RADHAKRISHNA DASS AND PRINTED AT HARI PRINTERS AND PUBLICATIONS, FLOT 51, NEAR B.V.SUBBAIAH SCHOOL ROAD, PERNAMITTA, SANTANUTALAPADU (MANDAL), PRAKASAM/ONGOLE (Dt), ANDHRA PRADESH, PIN : 523225. Mobile : 9494177939, RNI : APTEL/2023/89152, e-mail : rkreport9@gmail.com. E-Paper : shanmukhavelugu.com